నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబ్‌నగర్
గురువారం | డిసెంబర్ 28, 2023 | www.navatelangana.com

పంచాయితీ భవనాలు ముస్తాబు



నవతెలంగాణ- బాలానగర్
ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన ప్రజాపాలన గురువారం బాలానగర్ మండల పరిధిలోని 37 గ్రామపంచాయతీలలో గాను కొన్ని గ్రామపంచాయతీలలో ప్రజాపాలన కార్యక్రమానికి పంచాయతీ భవనాలు ముస్తాఫ్ చేసిన అధికారులు ఆరు సూత్రాల పథకాల కోసం ప్రజలు తమ దరఖాస్తులను గ్రామపంచాయతీ ఆవరణలోనే స్వీకరిస్తారని మండల అభివృద్ధి అధికారి కృష్ణారావు, తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ సేకరణలో ప్రభుత్వము పెట్టిన పథకాలకు సంబంధించిన పత్రాలను సమకూర్చాలని దీనికి అంగన్వాడీ టీచర్,ఆశా వర్కర్. గ్రామ కార్యదర్శి సమక్షంలో పరిశీలించడం జరుగుతుందని వారు అన్నారు. ప్రజలు ఈ సదాభాకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నేటి నుంచి వచ్చేనెల జనవరి ఆరో తేదీ వరకు జరుగుతుందని తెలిపారు.

ప్రజాపాలనపై అవగాహన సదస్సు

నవతెలంగాణ -హన్వాడ



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలనను విజయవంతం చేయాలని ఎంపీడీవో ధనుంజయ గౌడ్ తహసీల్దార్ కిస్టే నాయక్ సూచించారు. బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో ప్రజా ప్రతినిధులకు, అధికారులకు ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు.. నేటి నుంచి జనవరి 6 వరకూ మండలంలోని అన్ని గ్రామాలల్లో టీం సభ్యులు ప్రజల చేత దర ఖాస్తులు తీసుకోవాలన్నారు. గ్యారెంటీలకు కే ఫారం నింపే విధంగా అన్ని గ్రామా లల్లో అవగాహన కల్పించాలన్నారు. అందుకు గ్రామాలల్లో ప్రజా ప్రతినిధులు ప్రజలకు తెలియ జేయాలన్నారు.కార్యక్రమంలో అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ఊర్కొండ మండలానికి ఎమ్మెల్యే రాక..

నవతెలంగాణ - ఊరుకొండ



జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుద్ రెడ్డి గురువారం ఊరుకొండ మండలానికి విచ్చేస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాదారం సర్పంచ్ ద్యాప నిఖిల్ రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. గురు వారం మండలంలోని మాదారం గ్రామంలో 12 గంటలకు ప్రజా పాలన కార్యక్రమంలో పాల్గొంటారని.. మధ్యాహ్నం 1గంటలకు రాచాలపల్లి గ్రామంలో వాల్మీకి విగ్రహావిష్కరణ, గ్రామ హెల్త్ సెంటర్ భవనం నిర్మాణం శంకుస్థాపన కార్యక్రమాలు చేపడతారని తెలిపారు. ఎమ్మెల్యే అధ్యక్షతన నిర్వహిస్తున్న కార్యక్రమాలకు మండల ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాలను జయప్రదం చేయాలని ద్యాప నిఖిల్ రెడ్డి పిలుపునిచ్చారు.

తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ను ప్రక్షాళన వెంటనే చెయ్యాలి

- పేపర్ లీకేజీ బాధ్యులపై సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ చేసి కఠిన చర్యలు తీసుకోవాలి
- తెలంగాణ నిరుద్యోగ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు మెట్ట యాదయ్య



నవ తెలంగాణ- మహబూబ్ నగర్
తెలంగాణ రాష్ట్రంలో లక్షలాదిమంది జీవితాలతో చెలగాటమడిన తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ను తక్షణమే ప్రక్షాళన చేయాలని తెలంగాణ నిరుద్యోగ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు మిట్ట యాదయ్య డిమాండ్ చేశారు. బుధవారం జిల్లా పర్యటనకు వచ్చిన రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజ నరసింహ కు వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వ పాలనలో టీఎస్పీఎస్సీ పని విధానంతో వేలాదిమంది నిరుద్యోగులు నష్టపోయారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పేపర్ లీకేజీలలో ఉన్న వారిని సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో చైర్మన్, సభ్యులను తొలగించి కొత్త చైర్మన్, సభ్యులను వెంటనే నియమించి రాష్ట్రంలో ఉన్న 30 లక్షల మంది నిరుద్యోగులకు న్యాయం చేయాలని కోరారు. ప్రక్షాళన తొందరగా చేపట్టి ఉద్యోగుల భర్తీ నియామక ప్రక్రియను వెంటనే ప్రకటించాలని మంత్రికి విన్నవించారు. యూపీఎస్సీ పరీక్షల తరహాలో టీఎస్పీఎస్సీ పరీక్షలను కూడా పకడ్బందీగా నిర్వహించే విధంగా ప్రతి సంవత్సరం జాబ్ ఇయర్ క్యాలెండర్ ప్రకటించి నిరుద్యోగులకు భరోసా కల్పించాలని కోరారు. 20వేలకు పైగా ఉపాధ్యాయ పోస్టులు మెగా డీఎస్సీని ప్రకటించి భర్తీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ నిరుద్యోగ పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు రవికుమార్, కార్యవర్గ సభ్యులు గోపికృష్ణ, జిల్లా అధ్యక్షులు రమేష్ సాగర్, అజయ్, రమేష్, బీసన్న, లక్ష్మణ్, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

మతిస్థిమితం లేని మహిళ మృతి..

నవతెలంగాణ - ఊరుకొండ
మతిస్థిమితం లేని మహిళ అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందిన సంఘటన ఊరుకొండ మండలంలోని జకినాలపల్లి గ్రామంలో బుధవారం చోటుచేసుకుంది. ఊరుకొండ ఎస్సై డి.లెనిన్ తెలిపిన వివరాల ప్రకారం.. ఊరుకొండ మండలంలోని జకినాలపల్లి గ్రామానికి చెందిన పోలె లక్ష్మమ్మ(40) ఈనెల 23న మతిస్థిమితం లేక ఇంట్లో నుండి వెళ్లిపోయిందని తెలిపారు. ఆమె భర్త రాములు, ఆమె కుమారుడు రాజు తెలిపిన వివరాల ప్రకారం కేసు నమోదు చేసినట్లు తెలిపారు. గత కొన్ని సంవత్సరాలుగా ఎన్నోసార్లు ఇంట్లో నుండి వెళ్లిపోయి ఎక్కడపడితే అక్కడ ఉండేదని.. తిరిగి ఇంటికి వచ్చేదని వారు తెలిపినట్లు ఎస్సై పేర్కొన్నారు. ఆ క్రమంలో ఈనెల 23న ఇంట్లో నుండి వెళ్లిపోయిన లక్ష్మమ్మ తిరిగి ఇంటికి రాకపోవడంతో.. ఆమె భర్త రాములు ఆచూకీ కోసం వెతకగా ఎక్కడ దొరకలేదని.. బుధవారం గ్రామానికి చెందిన గుండ్లపల్లి కృష్ణయ్య వ్యవసాయ పొలంలో పడి ఉందని.. ఆరోజు నుండి ఆహారం లేక అనారోగ్యం పాలై అక్కడే మృతినట్లు బయట కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

నేడు కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ



నవతెలంగాణ- బాలానగర్
నిరుపేదలైన అర్హులకు ప్రభుత్వం పంపిణీ చేస్తున్న కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులను జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుద్ రెడ్డి గురువారం బాలానగర్ మండల పరిధిలోని హేమాజీపూర్ .పెద్ద రేవెల్లి గ్రామాలలో కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేస్తారని మండల తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. మండల పరిధిలోని కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే పర్యటనకు హాజరు కావలసిందిగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శంకర్ నాయక్ తెలిపారు. ప్రభుత్వం పేద ప్రజలకు అందిస్తున్న కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే చేతుల మీదుగా రెండు గ్రామాలల్లో అందజేస్తున్నందున అభిమానులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనాల్సిందిగా కోరారు.మండల కాంగ్రెస్ నాయకులు వెంకటేశ్వర్ రెడ్డి తెలిపారు.

మంచు గుప్పిట్లో పాలమూరు

- ముంచుకొస్తున్న కరోనా భయం
- ఒకవైపు మంచు.. మరో వైపు చలి
- ఉదయం 10 గంటల వరకు వీడని పొగ మంచు
- వణికి పోతున్న ఏజెన్సీ ప్రాంతాల ప్రజలు



నవతెలంగాణ-
మహబూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి
ఏడాది ఆశించిన స్థాయిలో వర్షాలు రాలేదు. వర్షాలు లేకపోవడం వల్ల చలి తీవ్రంగా ఉండదేమోనని అందరూ భావించారు. కానీ ఉష్ణోగ్రతలు కనిష్ట స్థాయి పడిపోయాయి. ముఖ్యంగా ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో 10 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదు కావడం గమనార్హం. దీంతో రాత్రిపూట గూడెం వాసులు లోతట్టు ప్రాంతాల ప్రజలు ఉనికిని కోల్పుతున్నారు. మంచు తెరలు కమ్ముకోవడం వల్ల ఉదయం 9 గంటల దాకా వాహనాలకు ఇబ్బందిగా మారింది. పగలు లైట్లు వేసుకున్న దారి కనిపించడం లేదు. దీంతో అక్కడక్కడ ప్రమాదాలు సైతం జరుగుతున్నాయి. ఏజెన్సీ వాసులు గూడెంలో నివసిస్తున్న వారు చలితో అనారోగ్యాల బారిన పడుతున్నారు. ముఖ్యంగా నల్లమలలో ఉష్ణోగ్రతలు అత్యల్పంగా ఉంది. అటవీ ప్రాంతంలో ఉండే చెంచుపెంటలు రాత్రి పగలు అనకుండా నేగడుతోనే గడుపుతున్నాయి. ముఖ్యంగా కృష్ణా నది పరివాహక ప్రాంతం లోతట్టు ప్రజలు చలి బారిన పడుతున్నారు. వృద్ధులు చిన్నారులు చర్మ వ్యాధులు న్యూమోనియా వంటి వ్యాధులకు గురవుతున్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి రోగ నివారణ చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



చలి నుండి కాపాడాలి
నల్లమల ఏజెన్సీలో నివసిస్తున్న చెంచులు చలికి వణికిపోతున్నారు. నేగడు లేకుండా ఉండలేకపోతున్నారు. ముఖ్యంగా వీరికి ఆవాసాలు లేవు. కొంతమంది అడవి గడ్డితో గుడాలను నిర్మించుకున్నారు. మీరు కూడా చలికి తట్టుకోలేక పోతున్నారు. ప్రతి ఏటా చలి భరించలేక పదుల సంఖ్యలో చెంచులు చనిపోతున్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి వీరికి పక్కా ఇండ్ల నిర్మాణం చేసి ఇవ్వాలని పలు పార్టీలు ప్రజాసంఘాలు కోరుతున్నాయి. చలి కాలంలో చెంచులకు ఏటా స్వచ్ఛంద సంస్థలు ప్రభుత్వము దుప్పట్లు బట్టలను సరఫరా చేసేవారు. గుడాలను సైతం ఏర్పాటు చేసుకునేందుకు పరికరాలను అందజేసేవారు. ఎవరు చెంచుల మొహం చూడడం లేదు. ఇప్పటికైనా స్వచ్ఛంద సంస్థలు దాతలు ముందుకు వచ్చి చెంచులను లోతట్టు ప్రాంతాలలో నివసిస్తున్న వారిని ఆదుకోవాలని కోరుతున్నారు.

వెంటాడుతున్న కరోనా భయం
మహబూబ్‌నగర్ జిల్లాలో మొదటి కరోనా కేసు గుర్తించారు. ముఖ్యంగా చలికాలం వచ్చిందంటే చాలు ఏదో ఒక పెను ముప్పు ఉమ్మడి జిల్లా ప్రజలను వెంటాడుతోంది. గతంలో వచ్చిన కరోనా ఘటనలు మొత్తం చలి వర్షాకాలంలోనే వచ్చాయి. ఇప్పుడు చలి తీవ్రమైన సమయంలో కరోనా మనకు చుట్టుకుంటుంది. దీనివల్ల ప్రమాదం లేదని చెబుతున్నప్పటికీ గతంలో రెండు పర్యాయాలు కరోనా బారిన పడి ఆస్పత్రుల్లో చికిత్స పొందిన వారికి గుండె దడసిపోతుంది. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి కరోనాతో పాటు చలి బాధితులను తక్షణ ఆదుకునేలా చర్యలు తీసుకోవాలని పలు పార్టీలు ప్రజాసంఘాలు కోరుతున్నాయి.

> ఒకవైపు మంచు.. మరోవైపు చలి పాలమూరు ప్రజలను ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. ఉదయం 10 గంటల దాకా మంచు కురవడంతో ప్రజలు బయటకు వెళ్లలేని పరిస్థితుల్లో ఉన్నారు. ముఖ్యంగా ఏజెన్సీ గూడెం వాసులు లోతట్టు ప్రాంతాల ప్రజలు కురుస్తున్న మంచు వల్ల మంచం పడుతున్నారు. చలికి చిన్నారులు, వృద్ధులు ఆస్పత్రుల పాలవుతున్నారు.భౌగోళికంగా పాలమూరులో నదులు, రిజర్వాయర్లు అటవీ ప్రాంతం అధికంగా ఉండడం చేత ఉష్ణోగ్రతలు కనిష్ట స్థాయికి పడిపోతున్నాయి. చలికి తోడు కరోనా జిల్లా ప్రజలను కంటిమీద కునుకు లేకుండా చేస్తుంది. ఏజెన్సీ గూడెం వాసులను లోతట్టు ప్రాంతాల ప్రజలను ప్రభుత్వం ఆదుకోవాలని పలు పార్టీలు ప్రజాసంఘాలు కోరుతున్నారు.

చలి బాధితులను ఆదుకోవాలి

జిల్లాలో చలి తీవ్రత పెరిగింది. ఒకవైపు కరోనా మరో ఒకవైపు చలి ఇంకోవైపు మంచు జిల్లా ప్రజలను పీడిస్తుంది. చలి ప్రభావము ఉన్న ప్రాంతాలను గుర్తించి చలి బారిన పడకుండా చూడాలి. ముఖ్యంగా చెంచులకు పక్కా ఇండ్ల నిర్మాణం చేసి ఇవ్వాలి. ముఖ్యంగా కరోనా విజృంభిస్తున్న సమయంలో ప్రజల ను చైతన్యం చేసి ప్రాథమిక చికిత్స కోసం అన్ని ఏర్పాట్లు చేయాలి.
వర్ధం పర్వతాలు సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి నాగర్ కర్నూల్

ప్రతి పేదవాడికి సంక్షేమ ఫలాలు అందాలి

- ప్రజల వద్దకే ప్రజా పాలన ఉద్దేశం
- రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ సైన్స్ మరియు టెక్నాలజీ శాఖ మంత్రివర్యులు జిల్లా ఇన్చార్జి మంత్రి దామోదర్ రాజనర్సింహ



నవతెలంగాణ-మహబూబ్ నగర్
ఈ రాష్ట్రంలో ప్రతి పేదవాడికి సంక్షేమ ఫలాలు అందించాలని, చివరి లబ్దిదారునికి సంక్షేమ ఫలాలు అందించాలనే సంకల్పమే ప్రజా పాలన ఉద్దేశం అని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ సైన్స్ మరియు టెక్నాలజీ శాఖ మంత్రి జిల్లా ఇన్చార్జి మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా పరిదిలో ప్రజా పాలన నిర్వాహణ ఏర్పాట్లపై మంత్రులు జూపల్లి కృష్ణారావు, ఉమ్మడి పార్లమెంటు సభ్యులు, జిల్లా శాసనసభ్యులు తో కలిసి సమీక్ష లో మహబూబ్ నగర్ జిల్లా కలెక్టర్ కార్యాలయం నిర్వహించిన ప్రజా పాలన కు సభకు అధ్యక్షత వహించి ఆయన మాట్లాడారు. రాజకీయాలకు అతీతంగా అసలైన లబ్దిదారునికి సంక్షేమం అందించేందుకు ప్రజాప్రతినిధుల తో కలిసి పనిచేయాలని అధికారులకు ఆయన సూచించారు. అలాగే ప్రజా పాలన కు సంబంధించి అధికారులు నిరంతర ప్రక్రియ అని వారు అన్నారు.,దానివల్ల లబ్దిదారులకు సరియైన న్యాయం జరుగదు అని, ఒక నిర్దిష్టమైన సమయంలో ప్రజా పాలన అప్లికేషన్లు తీసుకుంటే లబ్దిదారులకు మేలు జరుగుతుంది అని ఆయన చెప్పారు. తెలంగాణ ప్రభుత్వం ఆరు గ్యారెంటీ పథకాలను తప్పకుండా అమలు చేస్తుంది అని ఎమ్మెల్యే ప్రకటించారు. ప్రజా పాలన లో స్వీకరించే దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి ప్రతి ఒక్క లబ్దిదారునికి సహకరించాలనీ ఆయన కోరారు. గత ప్రభుత్వం రేషన్ కార్డుల విషయం లో నిర్లక్ష్యం వహించింది అని. కొత్తవి రేషన్ కార్డులు జారీ చేయలేదని వారు తెలిపారు. బాధతో ప్రజలు మన దగ్గరికి వస్తారని వారి సమస్యలను గుర్తించి అర్హులైన నిరుపేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉంటుంది అని ఆయన అన్నారు. నేటి నుండి జనవరి 6వ తేదీ వరకు ప్రభుత్వ పరిధిలో ప్రజా సంక్షేమ పాలనలో దరఖాస్తుల స్వీకరించే కార్యక్రమం కొనసాగించాలని తెలిపారు. మండలంలో రెండు టీములకు ఎమ్మార్వో ఎంపీడీవో అధికారులు బాధ్యత వహించాలని ఎక్కువ గ్రామపంచాయతీలు ఉన్న మండలంలో మరో రెండు టీములు ఏర్పాటు చేసుకునే విధంగా ప్రణాళిక ఉండాలన్నారు. పట్టణ మున్సిపాలిటీ ప్రాంతాలలో కమిషనర్ ఇతర జిల్లా ఉన్నత స్థాయి అధికారులు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరగాలన్నారు. పేదలు అందించే ప్రతి దరఖాస్తు రసీదు ఇవ్వాలని తెలిపారు. అభయాసం ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకిచ్చిన 6 గ్యారంటీలకు ఈ దరఖాస్తులు పనికొస్తాయని తెలిపారు.ఉదయం సాయంకాలం సమయంలో సభలు జరగాలని వారు తెలిపారు.అందుబాటులో లేని ప్రజలు తర్వాత కూడా వారి దరఖాస్తులను అధికారులకు అందించే అవకాశం కల్పించామన్నారు. ప్రజా ప్రతినిధులను సమన్వయంతో ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమం విజయవంతం చేయడంలో అధికారులు పట్టుదలతో పనిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా కు చెందిన పార్లమెంటు సభ్యులు పి. రాములు, మన్నె శ్రీనివాస్ రెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ లు స్వర్ణసుదాకర్ రెడ్డి, వనజ , సరిత, లోక్ నాథ్ రెడ్డి, కూచుకుల్ల దామోదర రెడ్డి, ఎమ్మెల్యేలు శ్రీనివాస్ రెడ్డి, చిట్టెం పర్నికా రెడ్డి , అనిరుధ్ రెడ్డి, జి.మధుసూధన్ రెడ్డి, వాకిటి శ్రీహరి, మేఘా రెడ్డి, శ్రీ విజయుడు, బండా కృష్ణ మోహన రెడ్డి, ఇ.శంకర్, వంశీకృష్ణ , ఉమ్మడి జిల్లా కలెక్టర్లు , ఎస్పిలు అధికారులు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



ఆరు గ్యారంటీలకు అర్హులందరూ దరఖాస్తు

నవతెలంగాణ-గండీడ్



కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో ఇచ్చిన హామీ ప్రకారం ఆరు గ్యారెంటీల అమలుకు శ్రీకారం చుట్టిందని అర్హులందరూ దరఖాస్తు చేసుకోవాలని వికారాబాద్ జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ హరిందర్ రావు అన్నారు.బుధవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లా డుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి గారి ప్రజా పాలన పేదల అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారని అన్నారు. ఎన్నికలలో ఇచ్చిన హామీలు ప్రతి ఒక్కటి అమలు చేస్తామని ఈనెల 28 నుండి జనవరి 6 వరకు ఆరు గ్యారెంటీలు మహాలక్ష్మిగృహజ్యోతిరైతు భరోసా, చేయూత,ఇందిరమ్మ ఇండ్ల పథకాలకు అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ ఆయా గ్రామాలల్లో నిర్వహించే గ్రామ సభలలో అన్ని పథకాలకు ఒకే దరఖాస్తుఫారంలో చేసుకోవాలని అన్నారు. లబ్ధిదారులకు గ్రామ సభలలో చర్చించి, ప్రతి ఒక్కరికి న్యాయం చేకూర్చే విధంగా పథకాలు అమలు చేస్తామని అన్నారు.ప్రభుత్వం ఏర్పడిన నెల రోజులలో ప్రభుత్వ పథకాలకు అర్హత కలిగిన ప్రతి ఒక్కరి వివరాలు సేకరించడం శుభ పరిణామం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని, పేదలకు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో లబ్ధి చేకూరుతుందని అన్నారు.

అంబేద్కర్ యువజన సంఘం కార్యవర్గం ఎన్నిక



నవతెలంగాణ- హన్వాడ
మండల కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘం నూతన కార్యవర్గం బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా మెట్టు నాగరాజు, ప్రధాన కార్యదర్శిగా వంశీ కిషోర్ ,కోశాధికారిగా ఉదయ్ ,ఉపాధ్యక్షులు రావుల కేశవులు, సహాయ కార్యదర్శి ఆశయంగారి శ్రీనివాసులు ,సలహాదారులుగా నగేష్ ,మహేష్ ,నరసింహ, సభ్యులుగా గంగాధర్, కేశవులు, సురేష్, కేశవులు వెంకటేష్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులు మెట్టు నాగరాజు మాట్లాడుతూ నూతనంగా ఎన్నుకున్న నాకు బాధ్యత ను సక్రమంగా నిర్వహిస్తానన్నారు.

తల్లిపై కొడుకు దాడి

నవతెలంగాణ-గండీడ్
ఆస్తి తగాదాలను మనసులో పెట్టుకొని తల్లి పై కొడుకు దాడి చేసిన ఘటన బుధవారం మండలంలోని చిన్నవార్వాల్ తాండలో చోటు చేసుకుంది.పోలీసులు తెలిపిన కథనం ప్రకారం తండాకు చెందిన మాణిక్య బాయి కి ముగ్గురు కొడుకులు,ముగ్గురు కూతుళ్లు ఉన్నారు.ఆస్తిని ముగ్గురు కొడుకులకు సమానంగా పంచి,పెద్ద కూతురుతో పాటు పెద్ద కుమారుని ఇంట్లో ఉంటున్నానని తెలిపారు.గత కొన్ని రోజుల క్రితం తన చిన్న కూతురైన అనూష తనను చూడడానికి ఇంటికి రాగా బుధవారం ఉదయం 10 గంటలకు కుమారుడైన రమేష్,మీరు ఇంట్లో ఎందుకు ఉన్నారని ఇక్కడి నుండి వెళ్లిపోండి అని,ఆస్తి తగాదాలను మనసులో పెట్టుకొని కర్రలతో దాడి చేశాడని తెలిపారు. ,అనూష నీ చేతులతో కొట్టినాడని మాణిక్య బాయి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

బైకు చోరీ

నవతెలంగాణ మహమ్మదాబాద్
ఇంటిముందు పార్క్ చేసిన బైకు చోరీకి గురైన సంఘటన మహమ్మదాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం దేశయి పల్లి గ్రామానికి చెందిన అంగడి నాగరాజు సోమవారం సాయంత్రం 7 గంటలకు గ్రామంలో గాజుల కేశవులు ఇంటి వద్ద పల్సర్ బైక్ ఆఫీ స్నేహితులతో మాట్లాడి తిరిగి అదే రోజు రాత్రి 9 గంటలకు బైక్ తీసుకోవడానికి వచ్చి చూసేసరికి బైక్ లేకపోవడంతో గుర్తు తెలియని దుండగులు బైక్ చోరీ చేశారు. బాధితుడు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నాం ఎస్ఐ సురేష్ తెలిపారు.

ఉపాధ్యాయుల్లో మేధోమధనం జరగాలి : డీఈవో



నవ తెలంగాణ- మహబూబ్ నగర్
ఉపాధ్యాయుల్లో మేధోమధనం జరిగి బోధనలో నూతన వ్యూహాలకు పదును పెట్టి విద్యార్థులు పాఠ్యాంశాలపై సమగ్రపట్టు సాధించే విధంగా ప్రత్యేక ప్రణాళికలు రూపొందించి అమలు పరచాల్సిన అవసరం ఉందని జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఆర్‌విఎం సమావేశ మందిరంలో జరిగిన సబ్జెక్ట్ ఫోరం ఉపాధ్యాయుల ప్రత్యేక సమావేశంలో డీఈవో మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులపై ప్రత్యేక దృష్టిని సారించాలని వార్షిక పరీక్షల్లో వచ్చే ప్రశ్నాపత్రాలపై సమగ్రహణ కల్పించాలని డీఈవో సూచించారు. ప్రత్యేక తరగతులను తప్పనిసరిగా నిర్వహించాలన్నారు. వారాంతపు పరీక్షల ద్వారా విద్యార్థులకు విద్యార్థుల సామర్థ్యాన్ని పరీక్షిస్తూ విద్యార్థులపై విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆయన సూచించారు. పాఠ్యాంశాలపై ప్రత్యేక క్విజ్ పోటీలను నిర్వహించి విద్యార్థుల్లో పోటీ తత్వాన్ని పెంపొందించాలని కోరారు. పదవ తరగతి పరీక్షల్లో జిల్లాను రాష్ట్రస్థాయిలో ముందు నిలపాల్సిన బాధ్యత సబ్జెక్టు ఫోరాలపై ఉందని ఆయన అన్నారు. పాఠశాల సముదాయ సమావేశాలను ప్రత్యేక వనరులుగా ఉపయోగించుకోవాలన్నారు.ఉపాధ్యాయులు రూపొందించిన ప్రత్యేక బోధనోపకరణలను కాంప్లెక్స్ మీటింగ్ లలో ప్రదర్శిస్తూ ఇతర ఉపాధ్యాయులకు కూడా ప్రేరణ కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సీయంఓ బాలు యాదవ్ ఏఎంఓ దుంకుడు శ్రీనివాస్, సబ్జెక్టు ఫోరాల ప్రతినిధులు పల్లెర్ల రామమోహనారావు, శరత్ ,చంద్ర, రాకేష్ , ఫసియోద్దీన్ బషీర్ ,అహ్మద్, రతంగ్ ,పాణి రెడ్డి , శ్రీనివాస్ గౌడ్ తదితరుల పాల్గొన్నారు.

ప్రజాపాలనను విజయవంతం చేయాలి : కాంగ్రెస్ మండల అధ్యక్షుడు

వీపనగండ్ల : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ప్రజా పాలన విజయవంతానికి ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు డాక్టర్ గోదాల బీరయ్య యాదవ్, మాజీ రైతుబంధు మండల అధ్యక్షులు వల్లభాపురం నారా యణరెడ్డి, ఎత్తం కృష్ణయ్య యాదవ్ అన్నారు. బుధవారం మండలకేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల మండల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీలను ప్రజలకు వివరిస్తూ అర్హులైన వారితో దరఖాస్తులు చేయిం చడానికి కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. గ్రామాల్లో పార్టీలకు అతీతంగా ప్రభుత్వం నుంచి వచ్చే సంక్షేమ పథకాలు అందుతాయని, ఎవరూ ఆ ధైర్య పడవద్దని ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరూ ఆయా గ్రామ పంచాయతీల దగ్గర దరఖాస్తులు చేసుకోవాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో వీపనగండ్ల సర్పంచ్ నరసింహారెడ్డి పానగల్ సింగల్ విండో మాజీ చైర్మన్ బాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు సుదర్శన్ రెడ్డి, రఘునాథ్ రెడ్డి , నాయకులు చక్రా వెంకటేష్ స్వామి, వెంక టరెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, గోపాల్‌నాయక్, బుచ్చన్న, పెద్దరాంబాబు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు చేరాలి : మంత్రి

నారాయణపేటటౌన్ : సంక్షేమ పథకాలను నేరుగా లబ్ధిదారులకు అందించాలన్న సంకల్పంతో ప్రజాపాలన కార్యక్రమాన్ని చేపట్టినట్లు రాష్ట్ర వైద్య ,ఆరోగ్య శాఖ మంత్రి, జిల్లా ఇన్చార్జి మంత్రి సీ. దామోదర రాజనర్సింహ అన్నారు. బుధవారం మహబూబ్‌నగర్ సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయంలోని సమావేశ మందిరంలో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు సంబంధించి గురువారం నుంచి జనవరి 6 వరకు నిర్వహించనున్న ప్రజాపాలన కార్యక్రమం సన్నాహక సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు అందేలా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉందని, ఒక బాధ్యతతో సక్రమంగా వాటిని ప్రజలకు అందించే ఆలోచనతోనే ప్రజాపాలన కార్యక్రమాన్ని చేపట్టామని, ఇందులో భాగంగానే 6 గ్యారంటీల ను అమలు చేస్తున్నట్లు మంత్రి చెప్పారు. అధికారగణం ప్రజల ముందుకు వెళ్లి వాటిని ప్రజలకు అందించేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. ప్రతిరోజు అధికారులు గ్రామాలకు వెళ్లి ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందని, ఈ నెల 28 నుంచి జనవరి 6 వరకు దరఖాస్తులను స్వీకరించిన అనంతరం కూడా ఇద్దరు అధికారులు గ్రామాల్లో కొనసాగుతూ ప్రజల వద్ద నుంచి తప్పిపోయిన వారి నుంచి దరఖాస్తులు స్వీకరిస్తానని తెలిపారు. కార్యక్రమం అనంతరం మిగిలిపోయిన వారు పంచాయతీ కార్యదర్శికి దరఖాస్తులు ఇవ్వవచ్చని చెప్పారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉందని ఇచ్చిన వాగ్దానాన్నింటిని నెరవేరుస్తామని, ప్రజా పాలన కార్యక్రమం అమలుకు మరిన్ని సూచనలు పాటిస్తామని తెలిపారు. రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ ఎన్నో త్యాగాల ఫలితంగా తెలంగాణ వచ్చిందని,ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారంటీల అమలుకు ప్రజాపాలన కార్యక్రమాన్ని చేపట్టామని, అధికార యంత్రాంగమే ప్రజల వద్దకు వెళ్లి దరఖాస్తులు తీసుకుంటున్నదని తెలిపారు. ప్రజా పాలన కార్యక్రమం పై విస్తృతంగా ప్రచారం చేయాలని, ఎవరికి ఇబ్బంది కలగకుండా దరఖాస్తులను స్వీకరించాలని, వీలైనన్నీ కౌంటర్లు ఏర్పాటు చేయాలని, కలెక్టర్లు,జిల్లా యంత్రాంగం పూర్తి సహకారం అందించాలని కోరారు. ప్రజాపాలన కార్యక్రమం పై అన్ని రకాలుగా ప్రచారం నిర్వహించాలని కోరారు. ప్రజాపాలన కార్యక్రమాన్ని విజయవంతం చేసే బాధ్యత అధికారులు, ప్రజాప్రతినిధులపై ఉందని అన్నారు. నారాయణపేట జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ జనవరి ఆరవ తేదీ వరకు నిర్వహించే ప్రజాపాలన కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని, ఇందుకు ప్రతి మండలానికి ఒక ప్రత్యేక అధికారి ఉంటారని, ఆరు గ్యారెంటీలకు దరఖాస్తుల స్వీకరణతో పాటు తదితర సమస్యల పరిష్కారానికి కూడా ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేశామని తెలిపారు. నారాయణపేట ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి మాట్లాడుతూ కొత్త రేషన్ కార్డులకు సంబంధించి సూచనలతో పాటు, కొత్త గ్యాస్ కనెక్షన్ల పై ప్రజలకు వివరించాలని దరఖాస్తులు తప్పిపోయిన వారిని దరఖాస్తులు స్వీకరించాలని కోరారు



మధ్యాహ్న భోజన కార్మికుల..
సమస్యలు పరిష్కరించాలి

- ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షులు ఎస్. కిరణ్



ఊట్కూర్ : కాంగ్రెస్ ప్రభుత్వం మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షులు ఎస్. కిరణ్ అన్నారు. మధ్యాహ్న భోజన కార్మికులకు కనీస వేతనం రూ.18 వేలు నిర్ణయించాలని, పెండింగ్‌లో ఉన్న వంట బిల్లులను వెంటనే చెల్లిం చాలంటూ తెలంగాణ ప్రగతిశీల మధ్యాహ్న భోజన వర్కర్స్ యూనియన్ (అనుబంధం ఐఎఫ్ టీయూ) ఆధ్వ ర్యంలో మక్తల్ పట్టణంలోని ఎంఈ ఓ కార్యాలయం ఆవరణలో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి తెలంగాణ ప్రగతిశీల మధ్యాహ్న భోజన వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు లక్ష్మి అధ్యక్షత వహించగా తెలంగాణ ప్రగతిశీల మధ్యా హ్న భోజన వర్కర్స్ యూనియన్ (అనుబంధం ఐఎఫ్ టీయూ) జిల్లా అధ్యక్షులు పద్మమ్మ , ఐ.ఎఫ్.టీయూ జిల్లా అధ్యక్షులు ఎస్ కిరణ్ మాట్లాడుతూ జిల్లా లో 512 వంట ఏజెన్సీ 1527 మంది కార్మికులు పనిచేస్తు న్నారన్నారు. ప్ర భుత్వ పాఠశాలలో పనిచేస్తున్న మధ్యాహ్నం భోజనం కార్మికులకు సకాలంలో బిల్లు లను చెల్లించాలని కో రారు. మధ్యాహ్నం భోజనం బిల్లులు సక్రమంగా చెల్లించక పోవడంతో అప్పులు చేసి పాఠశాలలో విద్యార్థులకు భోజన సౌకర్యం కల్పిస్తున్నారని పేర్కొ న్నారు. కనీసం విద్యార్థులకు ప్రభు త్వం కోడిగుడ్లు కూడా పెట్టలేని పరిస్థితి దాపురి ంచిందని విమర్శిం చారు. ప్రభుత్వం కోడిగుడ్ల బిల్లులు కూడా చెల్లించ లేని దుస్థితి దాపురించిందని పేర్కొన్నారు. మధ్యా హ్న భోజన బిల్లులు దాదాపు పది నెలలు గడుస్తున్న ప్పటికీ ఒక్క రూపాయి కూడా బిల్లులు రాలేదని వాపో యారు. బిల్లులు చెల్లించే వరకు మధ్యాహ్న భోజన కార్మికుల ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ఎదుట బైఠాయిస్తామని హెచ్చరించారు. దశా బ్దా లుగా మధ్యా హ్న భోజన కార్మికులకు కనీసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తింపు కార్డు కూడా ఇవ్వడం లేదని పేర్కొన్నారు అంబేద్కర్ రాసిన రాజ్యాంగ హక్కులైన ప్రావిడెంట్ ఫండ్, ఈ ఎస్ఐ గ్రాట్యు విటీ తదితర చట్టాలను అమలు చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం ఒక కార్మికురాలి కుటుంబం బతకడానికి కనీసం రూ.26 వేలు అవసరమని శాస్త్రబద్ధంగా తేల్చిందని, కానీ కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాలు మధ్యాహ్న భోజన పథకం కార్మికు లకు గౌరవ వేతనం పేరుతో రోజుకు రూ.30 రూపా యలు నెలకు వెయ్యి రూపాయలు చొప్పున వేతన మిస్తూ అక్కడ సుప్రీంకోర్టునిఇక్కడ రాజ్యాం గాన్ని అవమానిస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్ర మం లో తెలంగాణ ప్రగతిశీల మధ్యాహ్న భోజన వర్కర్స్ యూ నియన్ మండలం అధ్య క్షులు లక్ష్మి , వెంక టమ్మ జ్యోతి, రా జమ్మ, జయమ్మ, ఫర్వీంగ్ బేగం, రాజమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఈవ్‌టీజింగ్‌పై విద్యార్థులకు అవగాహన

వనపర్తిరూరల్ : ఈవ్ టీజింగ్ మహిళలపై చిన్నారులపై జరుగుతున్నటువంటి నేరాలు సమాజంలో మూఢనమ్మకాలపై బాల్య వివాహాలు మహిళా రక్షణ సైబర్ నేరాలు మొదలగు విషయాలపై ఆత్మకూరు మూలమల్ల గ్రామాలలో జిల్లా ఎస్పీ రక్షిత కే మూర్తి ఆదేశానుసారం మానవ అక్రమ రవాణా నిరోధక విభాగం షీ టీం ఎస్సై వనపర్తి ఎస్సై ఆధ్వర్యంలో జూనియర్ కళాశాల ప్రజా పరిషత్ హై స్కూల్ విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏ హెచ్ టీయూ ఎస్సై ఇందిర ఇంచార్జ్ ఎస్సై అంజత్ మాట్లాడుతూ షీ టీం అంటే ఏమిటి.. అది ఎలా పని చేస్తుంది.. ఎలా సంప్ర దించాలనే విషయాలపై విద్యార్థిని విద్యార్థులకు వివరించారు. ఈవ్ టీజింగ్ హ్యూమన్ ట్రాఫిక్ కింగ్ ఉమెన్ హెల్ప్ డే స్కూలు ఎమర్జెన్సీ రెస్పాన్స్ సపోర్టు సిస్టంలు , బాల్యవివాహాలు, బాల కార్మికులు సరిహద్దు కార్మి కులు, ఇంటర్నెట్ భద్రత తదితరవి తమ చేతుల్లోనే ఉన్నాయని, కాబట్టి దీన్ని అందరూ గమనించాలని, మీ వ్యక్తిగత సమాచారాన్ని ఎవరికి షేర్ చేయవద్దని సోషల్ మీడియాను ఉపయోగిస్తున్నప్పుడు తీసుకో వాలసిన జాగ్రత్తలు పాటించాలని, చిన్నపిల్లలను వెట్టి చాకిరీ నుంచి విముక్తి చేసి అందమైన బాల్యాన్ని ఆహ్లాదకరంగా జీవించడానికి బాటలు వేయాలని సూచించారు. ఎవరైనా 14 సంవత్సరాల లోపు బాల బాలికలను పనులను చేయిస్తే బాల కార్మిక చట్టం కింద శిక్షార్హులవుతారని, గృహాలలో పిల్లలను ఇంటి పని చేయడానికి పెట్టుకున్న కూడా వారు ఈ కోవ కిందికి వస్తారని, ఎవరైనా తమ ప్రాంతాల్లో పనిచే స్తున్నట్లు తెలిస్తే 108కు సమాచారం అందించాలని కోరారు. నేటి సమాజంలో పురు షులతో పాటు మహిళల సమానంగా పోటీప డుతున్నారని, ఉన్నత చదు వులు చదువుకొని ఎంతో ప్రయోజకుల వుతు న్నారని, సమయాన్ని వృథా చేయ కుండా బాధ్యతగా నడుచుకుంటూ ఇంకా ఉన్నత మైన ఉద్యోగాలు సాధించాలని ఆకాంక్షించారు. ఎవరికైనా ఎలాంటి అభద్ర సమస్యలు వందకు ఫోన్ చేస్తే వెంటనే పో లీస్ శాఖ స్పందించాలని సూచి ంచారు. ఈ కార్యక్రమంలో గవర్నమెంట్ జూనియర్ కళాశాల సిబ్బంది , జెడ్పీ హెచ్ఎ ఉపాధ్యాయులు , పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

‘ ప్రజాపాలన’ ను సద్వినియోగం చేసుకోండి

- కేకేసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తుమ్మలపల్లి రవినాయుడు



గట్టు : మండలంలో ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీ పథకాల అమలులో భాగంగా ప్రవేశపెట్టిన ‘ ప్రజాపాలన’ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కేకేసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తుమ్మలపల్లి రవి నాయుడు సూచించారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి , ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు , మంత్రి వర్గ సహచరుల చేతుల మీదుగా డిసెంబర్ 28న ‘ప్రజాపాలన’ కార్యక్రమం ప్రారంభం అవు తున్నది అని అన్నారు.ప్రజలు ప్రజాపాలన గ్రామ సభలను సద్విని యోగం చేసుకోవాలని కోరారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి



మరికల్ : మండలంలోని చిత్తనూర్ ఇథనాల్ కంపెనీ వ్యర్థ పదా ర్థాలను తరలిస్తున్న ట్యాంకర్‌ను అక్టోబర్ 21న పరిసర గ్రామాల ప్రజలు అడ్డుకొని ఆ ట్యాంకర్లు ఏముందో తెలుపాలని నిరసన తెలుపుతున్నరు. మహమ్మద్ ఖాసీం (84) ఆ మీటింగ్ చూడడానికి వచ్చిన మహమ్మద్ ఖాసీం. అనంతరం అక్రమ లాఠీచార్జీలో జరిగిన సంఘటనలో మహ్మద్ ఖాసీంకి నడుము విరిగి మంచాన పడి చికిత్స పొందుతూ బుధవారం సాయంత్రం ఉంద్యాలలో మృతి చెందాడు. గురువారం ఎక్లస్పూర్ లో జరుగు అంత్యక్రియల్లో ఇథనాల్ పోరాట కమిటీ ప్రతి నిధులు, ప్రజా సంఘాలు, పరిసర గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున హాజరు కావాలన్నారు. మమ్మద్ ఖాసీం త్యాగాన్ని ఎత్తిపడుదాం. మహమ్మద్ ఖాసీం మృతికి కారణమైన లాఠిచార్జ్ చేసిన పోలీసులను చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని, ఇథనాల్ కంపెనీ రద్దు చేయాలని చిత్తనూరు ఇథనాల్ కంపెనీ వ్యతిరేక పోరాట కమిటీ సభ్యులు డిమాండ్ చేశారు.

నేటి నుంచి గ్రామాల్లో ప్రజాపాలన

వీపనగండ్ల : మండలంలోని ఆయా గ్రామాలలో నేటి నుంచి వచ్చే నెల 4వ తేదీ వరకు ప్రజా పాలనపై గ్రామసభలు నిర్వహించడం జరుగుతుందని తహసీల్దార్ వరలక్ష్మి, ఎంపీడీవో కథలప్ప బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 28వ తేదీన రంగవరం, నాగర్ల బండ తండా గ్రామాల్లో తహసీల్దార్ వరలక్ష్మి, కొర్లకుంట, వల్లభాపురం తండాలలో ఎంపీడీవో కథలప్ప, 29వ తేదీన గోవర్ధనగిరి తహసీల్దార్ వరలక్ష్మి, వల్లభాపురం ఎంపీడీవో కథలప్ప, 30న గోపాల్ దిన్నే తహసీల్దార్ వరలక్ష్మి, సంగినేనిపల్లి కథలప్ప, జనవరి 2న పుల్గర్ చర్ల తహసీల్దార్ వరలక్ష్మి, తూంకుంట ఎంపీడీవో కథలప్ప 3న కల్వరాల తహసీల్దార్ వరలక్ష్మి, సంపత్‌రావు పల్లి ఎంపీడీవో కథలప్ప, 4న బొల్లారం వరలక్ష్మి వీపన గండ్ల ఎంపీడీవో కథలప్ప ఆయా గ్రామాలలో గ్రామపంచాయతీ కార్యాల యం దగ్గర టీం బృందాలు ప్రజాపాలన దరఖాస్తులు స్వీకరించడం జరుగు తుందని ఆయా గ్రామాల ప్రజలు సద్వినియోగించుకోవాలని కోరారు.

పెబ్బేరు : తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ప్రజాపాలన కార్యక్రమంలో అభయహస్తం, సంక్షేమ పథకాలపై దరఖాస్తుల స్వీకరిస్తున్నట్లు ఎంపీడీఓ ప్రవీణ్ కుమార్, మున్సిపల్ కమిషనర్ ఆదిశేషు లు తెలిపారు. గురువారం నుంచి వచ్చే నెల 5వ తేదీ వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుందని తెలిపారు. మండలంలోని జానంపల్లి, పెంచికలపాడు, ఈర్లదిన్నె బూడిదపాడు గ్రామాలలో గురువారం ప్రజాపాలన జరగనుందని , అలాగే పురపాలక కేంద్రంలో ప్రజా పాలన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వివిధ శాఖల అధికారులు ప్రజల నుంచి దరఖాస్తుల స్వీకరిస్తారని పేర్కొన్నారు.

ఆత్మకూరులో ‘ప్రజాపాలన ’

ఆత్మకూరు : ఆత్మకూరు మున్సిపాలిటీ కేంద్రంలో గురువారం నుంచి ప్రారంభం కానున్న ప్రజాపాలన కార్యక్రమం 28న ఒకటో వార్డు ప్రజలు పాత గ్రామపంచాయతీ భవనం, రెండవ వార్డ్ ప్రజలు జాతర మైదానం బస్తీ దవాఖాన వద్ద దరఖాస్తులు స్వీకరింస్తారని, అలాగే 29న మూడో వార్డు, ప్రజలు అంగన్వాడీ కార్యాలయం భవనం నందు, నాలుగో వార్డ్ ప్రజలు పక్కనే ఉన్న బస్తీ దవాఖాన నందు స్వీకరిస్తారని , అదేవిధంగా 30న ఐదో వార్డు ప్రజలు ఎస్సీ కమ్యూనిటీ హాల్‌లో దరఖాస్తు చేసుకోవాలని, జనవరి 02 న ఆరోవార్డు ప్రజలు మేస్త్రి కమ్యూనిటీ భవనం బీసీ కాలనీ నందు దరఖాస్తు స్వీకరించబడును, ఏడో వార్డు నందు బీసీ వార్డులోని అంగన్వాడీ భవనం నందు దరఖాస్తులు స్వీకరించబడును, జనవరి 3న 8వ వార్డు ప్రజలు జాతర మైదానం బిల్డింగ్ బస్తీ దవకాననందు, తొమ్మిదవ వార్డు ప్రజలు బీసీ హాస్టల్‌లో, అదేవిధంగా జనవరి 4న, 10వ వార్డు ప్రజలు ,పాత మున్సిపల్ భవ నందు దరఖాస్తు స్వీకరించ బడునని సంబంధిత అధికారులు తెలిపారు.

అమరచింత మండలంలో..

ఆత్మకూరు : అమరచింత మండలంలో నేటి నుంచి ప్రారంభం కానున్న ది. ప్రజాపాలన కార్యక్రమాలు ఈ విధంగా ఉన్నాయి. డిసెంబర్ 28న చంద్రప్పనాయక్ తండా, చంద్ర గడ్, 29న ధర్మపురం, చింతరెడ్డిపల్లి ,30న ఈర్లదిన్నె, కృష్ణంపల్లి ,31 ,01, సెలవు దినాలుగా ప్రకటించారు. జనవరి 2, 2024న మస్తిపురం, కొకన్ వానీపల్లి , జనవరి 3న మిట్ట నందిమల్ల, 4 న నందిమల్ల , 5 న నందిమల్ల ఎక్స్ రోడ్డు, 6 న పాంరెడ్డి పల్లి,సింగంపేట ,గ్రామాలలో ప్రజాపాలన కొనసాగుతుంది. ప్రజాపాలనలో రెండు టీంలు కేటాయించడం జరిగింది. ఒక టీంలో నర్సింలు, గోపాల్, వెంకటన్న ,రవికుమార్, చంద్రన్న , రెండు టీం లో శ్రీనివాసులు, లక్ష్మయ్య, రామాంజనేయులు, దేవన్న, యాదయ్య తదితరులు కొనసాగనున్నారు.

కమిషనర్‌కు వినతి



పెబ్బేరు : పెబ్బేరు మున్సిపాలిటీ కేంద్రంలోని పీపీఎల్ క్రీడా మైదానం పనులను చేయించాలని హనుమాన్ యూత్ అధ్యక్షులు సత్యనారాయణ రెడ్డి , హనుమాన్ యూత్ సభ్యులు కోరారు. ఆదివారం హనుమాన్ యూత్ అధ్యక్షులు హనుమాన్ యూత్ సభ్యులతో కలిసి పుర కమిషనర్ ఆదిశేషుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ త్వరలో జరిగే చౌడేశ్వరి దేవి ఉత్సవాల సందర్భంగా ఎంతో ప్రతిష్టాత్మకంగా ఆజాద్- హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహి ంచే పీపీఎల్ -14 ఎడిషన్ క్రీడా క్రీడలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. క్రీడా మైదానానికి సంబం ధించిన పనులపై మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ చైర్‌పర్సన్‌లని కలిసి హనుమాన్ యూత్ సభ్యులు వినతి పత్రం అందజేసినట్లు పేర్కొన్నారు. ఇందుకు వారు సానుకూలంగా స్పందించి తమ సహాయ, సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని అని వివరించారు.

బాధిత కుటుంబానికి పరామర్శ



ఆత్మకురు : మండలంలోని సింగంపేట గ్రామంలో బుధవారం గ్రామానికి చెందిన బుల్లెద్దుల సవరన్న అలియాస్ బాపని సవరన్న మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న టీపీసీసీ అధికార ప్రతినిధి, రాష్ట్ర కల్లుగీత చైర్మన్ నాగరాజుగౌడ్ బాధిత కుటుంబాన్ని సందర్శించి ఆయన భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా బాధిత కుటుం బానికి అంత్యక్రియ ఖర్చుల నిమిత్తం ఐదు వేల ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మహేందర్‌రెడ్డి , పట్టణ అధ్యక్షులు అరుణ్ కుమార్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాయకులు నర్సింగ్ గౌడ్, మండల యువజన నాయకులు శ్యామ్, నాయకులు నాగేష్, రఫీ, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

కబడ్డీ పోటీలు ప్రారంభం

గట్టు : మండలంలోని ఇందువాసి గ్రామంలో బుధవారం సర్పంచ్ ధనలక్ష్మి కృష్ణమూర్తి కబడ్డీ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రతి పౌరుడు ఏదో ఒక నైపుణ్యం కలిగి ఉంటారని, మన గట్టు మండలం నుంచి యువకులు, మహిళలు మండల స్థాయి నుంచి రాష్ట్ర స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. అప్పుడే గట్టు మండలంకు మంచి పేరు వస్తుందని, విద్యార్థులు, మహిళలు దృఢ సంకల్పంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఆటపాటలతో మెలిగిన వాడే ముందు భవిష్యత్‌లో పై స్థాయికి ఎదగగలడు, యువకులు గమ్యం చేరేవరకు పోరాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కే. చంద్రశేఖర్ , నాగరాజు, గురుపదవసంతు, కుర్వ రమేష్ , నర్సింహులు, గ్రామస్తులు, యువ కులు తదితరులు పాల్గొన్నారు.



నేటినుంచి ‘ ప్రజాపాలన ’

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండీ జబ్బార్



వనపర్తి : తెలంగాణ ప్రభుత్వం “ప్రజా పాలన” పేరుతో అభయ హస్తం 6 గ్యారెంటీలకు దరఖాస్తులను గురువారం నుంచి 2024 జనవరి 6 వరకు స్వీకరిస్తున్నదని, ఈ సమయంలో నిరుపేదలతో పాటు కార్యకర్తలతో దరఖాస్తులు చేయించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండీ జబ్బార్ నాయకులకు బుధవారం ఒక ప్రకటనలో సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహాలక్ష్మి, గ్రామ జ్యోతి, యువ వికాసం, ఇందిరమ్మ ఇళ్లు, చేయూత, రైతు భరోసా కు సంబంధించిన దరఖాస్తును మన ఉద్యమం ఉన్న గ్రామ పంచాయతీలు, మున్సిపల్ వార్డులలో అర్హులతో పెట్టించే కార్యక్రమంలో సీపీఐ(ఎం) కార్యకర్తలు పాల్గొనాలని పేర్కొన్నారు.

మాస్టర్ మైండ్ హైస్కూల్‌లో .. మాక్ పోలింగ్



వనపర్తి రూరల్ : వనపర్తి జిల్లా కేంద్రంలోని మాస్టర్ మైండ్ హైస్కూల్‌లో బుధవారం ఆ పాఠశాల విద్యార్థిని, విద్యార్థులకు మాక్ పోలింగ్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఓటుహక్కు ప్రాముఖ్యతను ప్రధానోపాధ్యాయులు వివరించారు. విద్యార్థులను నిలబెట్టి ఎన్నికలు, పోటీ ఏ విధంగా ఉంటాయో ప్రత్యక్షంగా చూయించారు. ఈ ఓటింగ్‌లో గెలుపొందిన విద్యార్థిని, విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎం. గౌతమ్ కుమార్ విద్యార్థులను ప్రశంసించారు.

గుర్తుతెలియని వాహనం ఢీకొని.. గుర్తు తెలియని వ్యక్తి మృతి

పెబ్బేరు : గుర్తు తెలియని వాహనం ఢీకొని.. గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటన పెబ్బేరు మండల కేంద్రం సమీపంలో 44వ జాతీయ రహదారి పై జరిగినట్లు ఎస్సై జగదీశ్ రెడ్డి తెలిపారు. హైదరాబాదు నుంచి కర్నూలు వైపు వెళ్తున్న గుర్తు తెలియని వాహనం రోడ్డుపై వెళ్తున్న గుర్తుతెలియని వ్యక్తిని జై గురుదత్త దాబా సమీపంలో ఢీకొట్టింది. దీంతో తీవ్రగాయాలతో ఆయన మృతి చెందినట్లు తెలిపారు. మృతుడి శరీర భాగాలు గుర్తుపట్టలేని విధంగా ఉన్నాయని, ఆయన శరీరంపై నీలం రంగు వచ్చేట్టు స్వెటర్, లుంగీ ధరించి ఉన్నట్లు తెలిపారు. టైర్ పంక్షర్ షాప్ నిర్వహించే పురుషోత్తం అనే వ్యక్తి ప్రమాదం గురించి హైవే అధికారులకు పోలీసులకు సమాచారం ఇచ్చారని తెలిపారు. మృతదేహాన్ని వనపర్తి మార్చురీలో నాలుగు రోజులపాటు ఉంచుతామని ఎవరైనా గుర్తిస్తే పోలీసులను స ం ప్ర ది ం చా ల ని సూచించారు.

నేటి నుండి ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ

నవతెలంగాణ-తెలకపల్లి



ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా 6 గ్యారంటీల దరఖాస్తుల స్వీకరణ గురువారం నుండి నుండి నిర్వహించనున్నట్లు ఎంపీ డీవో జె. భాస్కర్ బుధవారం సాయంత్రం తెలిపారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క , మరియు ఉమ్మడి జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు దామోదర్ రాజనర్సింహ, జూపల్లి కృష్ణారావుల ఆదేశం మేరకు రాష్ట్ర వ్యాప్తంగా గురువారం ప్రారంభవుతున్నందున మొదటగా మండలంలోని తెలకపల్లి మరియు పెద్దపల్లి గ్రామాలలో ఉదయం 8.00 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు ప్రజా పాలన దరఖాస్తులు స్వీకరించనున్నట్లు వారు తెలిపారు. తెలకపల్లి లో ఎంపిడిఓ భాస్కర్ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ ప్రాంగణంలో 10 కౌంటర్ లు, పెద్దపల్లి లో ఎంపీ ఓ వెంకట్ ఆధ్వర్యంలో రైతు వేదిక లో 9 కౌంటర్ లలో దరఖాస్తులు తీసుకోనున్నట్లు వారు తెలిపారు. కాబట్టి ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు ఈ సందర్భంగా కోరారు దరఖాస్తు తో పాటు ఆధార్ కార్డ్, తెల్ల రేషన్ కార్డు జిరాక్స్ కాపీలు చేయాలని సూచించారు.

ప్రజల వద్దకు ప్రజా పాలన



నవ తెలంగాణ- వెల్దండ

కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు 6 గ్యారంటీ పథకాల అమలులో భాగంగా రాష్ట ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ప్రజా పాలన కార్యక్రమాన్ని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి వెల్దండ మండల కేంద్రంలో ప్రారంబించనునట్లు సర్పంచ్ యెన్నం భూపతి రెడ్డి తెలిపారు. గురువారం ఏర్పాటుచేసిన విలేకరుల సమా వేశంలో సర్పంచ్ మాట్లాడుతూ.. ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకొని తమ దరఖాస్తులను అందజేయాలని కోరారు. 12 గంటలకు ప్రారంభమయ్యే కార్యక్రమానికిఅధికారులు , ప్రజా ప్రతినిధులు హాజరు కావాలని కోరారు. ఈ సమావేశంలో జయ ప్రకాష్ , కాంగ్రెస్ నాయకులు రాజు యాదవ్, బాబా పాల్గొన్నారు.

నాయి బ్రాహ్మణ సంఘం
జిల్లా కార్యదర్శిగా కానుగుల వెంకట్ రాములు..

నవ తెలంగాణ - వెల్దండ



నాగర్ కర్నూల్ జిల్లా నాయి బ్రాహ్మణ సంఘం జిల్లా కార్యదర్శిగా వెల్దండ మండల కేంద్రానికి చెందిన కానుగుల వెంకట్రాములు ఎన్నికైయ్యారు. బుదవారం ఎన్నుకున్న జిల్లా కమిటీలో జిల్లా కార్యదర్శిగా ఏకగ్రీవంగా వెంకట రాములు ఎన్నుకోకున్నారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ.. తనపై ఎంతో నమ్మకంతో జిల్లా కార్యదర్శిగా బాధ్యులకు అప్పగించిన వారికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలో నాయి బ్రాహ్మణులు ఎదుర్కొంటున్న సమస్యల సాధన కోసం ప్రభుత్వంతో ఉద్యమాలు చేస్తామని ఆయన తెలిపారు. నాయి బ్రాహ్మణులకు గత ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నిటిని ప్రస్తుత ప్రభుత్వం నెరవేర్చాలని ఆయన కోరారు. నాయి బ్రాహ్మణులకు ప్రత్యేకంగా ఫెడరేషన్ ఏర్పాటు కు ముందుకు రావాలని ఆయన కోరారు.

ఘనంగా సీపీఐ 99 వ వ్యవస్థాపక దినోత్సవం



నవతెలంగాణ- తాడూరు

తాడూరు మండల కేంద్రంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు వార్ల వెంకటయ్య ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేదల కోసం పుట్టి పేదల కోసం నిరంతరం పోరాటం చేస్తున్న ఏకైక పార్టీ సిపిఐ అని అన్నారు. భవిష్యత్ తరాలకు కోసం పోరానికి ముందు ఉటుందన్నారు. కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి, సిపిఐ మండల నాయకులు డి వెంకట్ స్వామి ,చంద్రయ్య గౌడ్ ,పెద్ద కుర్మయ్య, చెన్నయ్య ,ఎల్లయ్య, శ్రీశైలం ,రామకృష్ణ, కృష్ణయ్య, తిరుపతయ్య పాల్గొన్నారు.

జిల్లాస్థాయి ఆటల పోటీలు...



నవతెలంగాణ- కందనూలు

స్థానిక సరస్వతి శిశు మందిర్ ఇంగ్లీష్ మీడియం ఎర్రగడ్డ పాఠశాల నాగర్ కర్నూల్ నందు ఘనంగా చిన్నారి విద్యార్థిని విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించారు. ఈ ఆటలో పోటీలో నాగర్ కర్నూల్ కల్వకుర్తి అచ్చంపేట పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. పాఠశాల అధ్యక్షులు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటుగా క్రీడలు చాలా అవసరమని ప్రతిరోజు ఆటలు ఆడడం వలన దేహశక్తి పెరుగుతుందన్నారు. మానసిక ప్రశాంతత పెరిగి విద్య పైన శ్రద్ధ కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యక్షులు వాస రమేష్ బాబు జిల్లా అధ్యక్షులు శ్రీ విద్య రెడ్డి శివశంకర్ జిల్లా కార్యదర్శి బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

నేడు సీపీఐ(ఎం) జిల్లా విస్తృత సమావేశం.

నవ తెలంగాణ- కందనూలు

సీపీఐ(ఎం) జిల్లా విస్తృత సమావేశం గురువారం 10 గంటలకు నాగర్ కర్నూల్లో ఉటుందని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు అన్నారు. .ఈ సమావేశనికి జిల్లా కమిటి సభ్యులు, శాఖ కార్యదర్శులు, మండల కమిటీ సభ్యులు, జిల్లా ప్రజా సంఘాల సభ్యులు హజరుకావాలని కోరారు, ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జాన్‌వెస్లీ , సాగర్ హజరౌతున్నట్టు తెలిపారు.

మృతురాలి కుటుంబానికి పరామర్శా



నవతెలంగాణ- పెద్దకొత్తపల్లి

మండల పరిధిలోని తీర్నాయిపల్లి గ్రామానికి చెందిన సర్పంచ్ సాలయ్య తల్లి శివమ్మ అనారోగ్యంతో మృతిచెందగా విషయం తెలిసిన జెడ్పిటిసి మేకల గౌరమ్మ చంద్రయ్య యాదవ్, చంద్రబండ తండా సర్పంచ్ రామ్ లాల్ నాయక్ మృతురాలు ఇంటికి వెళ్లి మృతురాలు శివమ్మ దేహం పై పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. వీరితోపాటు గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

వన్య ప్రాణుల దాడిలో మరణించిన వారికి
రూ.10లక్షల ఆర్థిక సహాయం

- నష్టపరిహారాన్ని పెంచుతూ అటవీ శాఖ ఉత్తర్వులు జారీ.
- రైతులకు మేలు జరిగే అవకాశాలు

నవతెలంగాణ- అచ్చంపేట

అటవీ సమీపంలోని పంట పొలాలలో మొక్కజొన్న, వేరుశనగ , పత్తి పంటలను సాగు చేస్తారు. అటవీ జంతువులను దాడి నుండి కాపాడుకోవడానికి విద్యుత్తు తీగల కంచెలు ఏర్పాటు చేసుకుంటారు. పశువుల కాపరులు ప్రమాదవ శాత్తు అప్పుడప్పుడు అటవీ జంతువుల దాడిలో రైతులు గాయాల పాలవుతారు. చిరుత పులి పెద్దపులి దాడులలో ఇప్పటికే వందల పశువులు చనిపోయాయి. అడవికి సమీపంలోని ఉన్న గ్రామాలలో పంటలపై అడవి పందులు తీవ్రంగా నష్టపరుస్తాయి. నష్టపోయిన







పంటలకు అటవీశాఖ పరిహారంఇస్తుందని అవగాహన లేకపోవడంతో కొందరు రైతులు దరఖాస్తులు చేసుకోవడం లేదు.. బల్మూరు మండలంలోని కొండ నాగుల, బిల్ల కల్లు,రామాజీ పల్లి, అప్పాయి పల్లి , చెంచుగూడెం, బాణాల, లక్ష్మీ పల్లి, మైలారం, అచ్చంపేట మండలంలోని లక్ష్మాపూర్, చెంచు పలుకు తండా, మన్నేవారి పల్లి, సిద్ధాపూర్ బక్క లింగయ్య పల్లి, అక్కారం, అమ్రాబాద్ మండలం తురకలపల్లి, మాధవాన్ పల్లి, వటవర్లపల్లి మన్ననూరు, దోమల పెంట, లింగాల మండలంలోని ఎర్రపెంట, జూన్ గ్ పల్లి తండా, అబ్బాయిపల్లి, అదేవిధంగా ప్రాంతంలోని మల్లాపూర్ పెంట, పుల్లాయపల్లి పెంట, ఈర్లపెంట, మేడి మొలకల, బౌరాపూర్ పెంట ,

సమీపంలోని చెంచు పెంటలు, పదర మండలంలోని మదిమడుగు, ఇప్పలపల్లి, మారడుగు, ఉడిమిళ్ళ, గ్రామాలను రైతులు సాగు చేసే పంటలు అడవి పందుల ద్వారా నష్టం జరుగుతుంది.

వన్యప్రాణుల దాడులపై విచారణ.

అటవీ జంతువుల ప్రమాదంలో మనుషులు చనిపోయిన , పంట నష్టం జరిగిన రెండు రోజుల్లో సంబంధించిన రేంజ్ ఆఫీసర్ బాధిత రైతులు దరఖాస్తు చేసుకోవాలి.వ్యవసాయ అధికారి , రెవెన్యూ అధికారి, అటవీ శాఖ అధికారి సంయుక్తగా సంఘటన స్థలానికి వెళ్లి విచారణ చేసి, జరిగిన నష్టంను అంచనా వేసి ఉన్నత అధికారులకు నివేదిక ఇస్తారు. నష్టపరిహారాన్ని అందజేస్తారు.

పరిహారం పెంతుతూ అటవీశాఖ ఉత్తర్వులు .

అడవి జంతువుల దాడిలో మృతి చెందిన వారికి గతంలో రూ.5 లక్షలు ఆర్థిక సాయం ఇచ్చేది.ప్రస్తుతం దానిని రూ.10. లక్షలకు పెంచారు. తీవ్రంగా గాయపడిన వారికి గతంలో 75000 పరిహారం ఇచ్చేవారు. ప్రస్తుతం ఒక లక్ష కు పెంచారు.మల్లెపల్లె దాడిలో పంట నష్టం జరిగితే ఎకరాకు రూ.6 వేల రూపాయలు ఇచ్చేవారు. ప్రస్తుతం రూ .7500కు పెంచారు.చిరుత పులి, పెద్ద పులి దాడులలో పశువులు చనిపోతే రూ 20. వేలు ఇచ్చేవారు. ప్రస్తుతం 50 వేలకు మించకుండా పరిహారం ఇవ్వాలని అటవీ శాఖ నిర్ణయించింది.

వన్యప్రాణుల దాడిలో మృతి చెందిన వారికి, పంటలు నష్టపోయిన వారికి పరిహారం పెంచుతూ తెలంగాణ అటవీ శాఖ ఇతరులు జారీ చేసింది. నల్లమల్ల ప్రాంతం అచ్చంపేట నియోజకవర్గం లోనిఅమ్రాబాద్ టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ ఏరియాలో అటవీ జంతువుల దాడిలో గాయపడిన సంఘటనలు వందల ఎకరాలలో పంటలు నష్టం చేసిన సందర్భాలు అనేకంగా ఉన్నాయి. అటవీ శాఖ తీసుకున్న నిర్ణయానికి నల్లమల్ల ప్రాంతంలోని రైతులకు మేలు జరిగే అవకాశాలు ఉన్నాయి. నియోజకవర్గంలో చెంచు పెంటలు ఏజెన్సీ గ్రామాలు గిరిజన తండాలు అధికంగా ఉన్నాయి. నూటికి ఎనబై శాతం ప్రజలు వ్యవసాయం పైన ఆధారపడి జీవనం సాగిస్తారు.

పది లక్షలకు పరిహారం పెంచారు.

అటవీ జంతువులు దాడి లో మనిషి చనిపోతే ఇంతకుముందు రూ .5.లక్షల రూపాయలు ఇచ్చేవారు. ప్రస్తుతం దాన్ని రూ .10 లక్షల పెంచుతూ అటవీశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. బాలిత కుటుంబాలు విచారణ కోసం అధికారులకు సహకరించాలి. డెత్ సర్టిఫికెట్, మెడికల్ సర్టిఫికెట్ జత చేయవలసి ఉంటుంది. పంట నష్టపరిహారం గత మూడేళ్లుగా ప్రభుత్వం విధులు మంజూరు చేయడం లేదు. అటవీ జంతువుల దాడిలో పశువులు చనిపోతే అంచనా వేసి పరిహారం చెల్లిస్తున్నాం.

రోహిత్ గోపిడి , జిల్లా ఫారెస్ట్ అధికారి.

ప్రజా పాలనను విజయవంతం చేయాలి

- నాగర్ కర్నూల్ ఇన్చార్జ్ ఆర్డీఓ రామ్ రెడ్డి

నవ తెలంగాణ- కందనూలు



పేద ప్రజలకు ప్రభుత్వం అందించే ఆరు గ్యారెంటీలకు ప్రజా పాలన కార్యక్రమాన్ని ఈనెల 28వ నుంచి జనవరి 6 వరకు దరఖాస్తులు స్వీకరిస్తామని గ్రామం మండల స్థాయి ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, నాగర్ కర్నూల్ ఇంచార్జ్ ఆర్డీవో రామిరెడ్డి సూచించారు.బుధవారం సాయంత్రం నాగర్ కర్నూల్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో నాగర్ కర్నూల్ నియోజకవర్గం సర్పంచులు ఎంపీపీలు ఎంపీడీవోలు తాసిల్దారులతో ఈనెల 28 నుంచి జరగబోయే ప్రజా పాలన కార్యక్రమం పై ఆయన సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.....గ్రామ సభల ద్వారా ప్రజల నుంచి దరఖా స్తులు తీసుకుంటామని, అర్హత ఉన్న వారు గ్రామ సభల్లో అధికారులు దరఖాస్తులు అందజేస్తారని ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు భాగ్యస్వాములై అర్హులైన ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా ప్రజా ప్రతినిధులు కృషి చేయాలని ఆయన సూచించారు. దరఖాస్తులు తీసుకున్న తరువాత అధికారులు రసీదు ఇస్తారని తెలిపారు. అధికారులు ప్రతి గ్రామానికి వెళ్లి ఉదయం 8 గంటల నుంచి 12 గంటల వరకు ఒక గ్రామం, మధ్యాహ్నం 2 గంటల నుంచి 6 గంటల వరకు మరో గ్రామానికి వెళ్లి ఫిర్యాదులు స్వీకరిస్తారని, గ్రామ సభ వద్దకు వచ్చిన ప్రతి ఒకరి వద్ద నుంచి తీసుకుంటారని ప్రజలు ఎలాంటి ఆందోళన చెందకుండా చూడాలని ఆయన ప్రజా ప్రతినిధులకు సూచించారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామ పంచాయతీ మున్సిపాలిటీ వార్డుల్లో ప్రజా పాలన కార్యక్రమానికి సంబంధించిన అని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆయన తెలిపారు.జడ్పీ సీఈఓ ఉష మాట్లాడుతూ గ్రామస్తుల నుండి వచ్చే ఫిర్యాదులను తీసుకోవడానికి సరిపడా కౌంటర్లు ఏర్పాటు చేయడం, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తదితర అంశాల పట్ల అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని ఆమె సూచించారు. నాగర్ కర్నూల్ నియోజకవర్గంలోని ప్రతి గ్రామ పంచాయతీ పరిధిలో నిర్వహించే ప్రజా పాలన వివరాలను డిఎల్పిఓ రామ్మోహన్రావు వివరించారు. కార్యక్రమంలో నాగర్కర్నూల్ నియోజకవర్గ సర్పంచులు ఎంపిటిసిలు ఎంపీపీలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

విద్యా సహాయాన్ని సద్వినియోగం చేసుకోండి

నవతెలంగాణ- తెలకపల్లి

ప్రభుత్వ పాఠశాలలో చదివే నిరుపేద మెరిట్ విద్యార్థులకు సిగ్మా మైక్రో సిస్టం మేనేజింగ్ డైరెక్టర్ సి ఎల్ ఆర్ విద్యా సంస్థ సభ్యులు చీమర్ల దామోదర్ రెడ్డి అందిస్తున్న విద్య సహకారాన్ని సద్వినియోగం చేసుకొని విద్యలో రాణించాలని సి ఎల్ ఆర్ విద్యాసంస్థ కరస్పాండెంట్ వి రాజ మహేందర్ రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని 8,9,10 వతరగతి మెరిట్ విద్యార్థులకు 2 నెలలకు సంబంధించి33 వేల 200 ల రూపాయల నగదు పురస్కారాలను నిరుపేద మెరిట్ విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని



అన్ని ప్రభుత్వ పాఠశాలలోని మెరిట్ విద్యార్థులకు

ఈ నగదు పురస్కారాలను అందజేసినట్లు వారు తెలిపారు ఈ మెరిట్ పారితోషకాన్ని సి దామోదర్ రెడ్డి గత 7 సంవత్సరాలుగా మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలోని మెరిట్ విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలను అందించడం గొప్ప విషయమని అన్నారు దాతలు అందిస్తున్న సహాయ సహకారాలను సద్వినియోగం చేసుకొని విద్యార్థులు భవిష్యత్తులో ఎదిగి నిరుపేద విద్యార్థులకు తమ తోడ్పాటును అందించాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో సి ఎల్ ఆర్ విద్యాసంస్థ ప్రిన్సిపాల్స్ మర్యాద ప్రకాష్ రెడ్డి, ఎస్ సందీప్ కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలస్వామి ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు

అమ్మాయిలు జాగ్రత్తగా ఉండండి

- షీ టీం అధికారిని విజయలక్ష్మి సఖి కోఆర్డినేటర్ సునీత



నవ తెలంగాణ -కందనూలు

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో షీ టీం బృందం మరియు సఖి ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా షీ టీం అధికారిని విజయలక్ష్మి సఖి కోఆర్డినేటర్ సునీత హాజరై మాట్లాడారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమ్మాయిలు, మహిళలు ప్రస్తుతం ఉన్న సమాజంలో జాగ్రత్తగా ఉండాలని గుడ్డిగా ఎవరిని పడితే వారిని నమ్మడం సరికాదని అపరిచిత వ్యక్తులతో సహవాసం అంత మంచిది కాదని తెలిపారు ఈ మధ్య కాలంలో అమ్మాయిలు చిన్న బెదిరింపులకే భయపడిపోయి జీవితాన్ని చిన్నాభిన్నం చేసుకుం టున్నారని దయచేసి అలా చేయకండి అని తెలిపారు అమ్మాయిలకు ఎలాంటి సమస్య ఉన్న నిరభ్యం తరంగా షీ టీం నెంబర్ 8712657676 కి గాని 100 నెంబర్ కి కానీ లేదంటే నేరుగా సఖి సెంటర్ కు గానీ సంప్రదించి నట్లయితే మూడో కంటికి తెలియకుండానే వారి సమస్యను వందకు వందశాతం పరిష్కరిస్తామని దయచేసి ఇతరుల మీద ఆశలు పెట్టుకోకుండా చెప్పుడు మాటలు వినకుండా ఏదైనా సమస్య వస్తే నేరుగా షి టీం నెంబర్ ని సంప్రదించమని కోరుతున్నట్టు తెలిపారు ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ మాధవి షీ టీం అధికారి వెంకటయ్య కళాశాల అధ్యాపకులు రవి ప్రకాష్,వెంకట్ రెడ్డి తదితర అధ్యాపక బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజా పాలనపై ప్రజా ప్రతినిధులతో అవగాహన సమావేశం

- డివిజన్ పరిపాలన అధికారి శ్రీనివాసులు

నవతెలంగాణ - అచ్చంపేట రూరల్

నూతన తెలంగాణ ప్రభుత్వం నేటి నుండి ప్రతిష్టాత్మకంగా చేపట్టబోయే ప్రజా పాలన గ్రామసభ నిర్వహణపై ప్రజాప్రతినిధులతో అవగాహన కార్యక్రమాన్ని బుధవారం నాడు నిర్వహించినట్లు డివిజన్ పరిపాలన అధికారి శ్రీనివాసులు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వము ఆరోగ్యానికి పథకాల కు సంబంధించిన ధరకాస్తు ఫారాలను గ్రామాల వారిగా సంబంధిత గ్రామ పంచాయతీ కార్యదర్శి కార్యాలయాలలో అచ్చంపేట పట్టణానికి చెందిన ప్రజలకు మున్సిపల్ కార్యాలయంలో ఉచితంగా లభించునని, ఆర్జీదారులు వాటిని నిర్ణీత నమూనాలో పూర్తిచేసి సంబంధిత కార్యాలయాలలో నేటి నుండి జనవరి 6 వరకు అందజేయవలసి ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అచ్చంపేట మున్సిపల్ చైర్మన్ ఎడ్ల నరసింహ గౌడ్, అమ్రాబాద్ ఎంపీపీ, పదర జెడ్పిటిసి సభ్యులు రాంబాబు నాయక్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చీమల మధుసూదన్ రెడ్డి, కౌన్సిలర్లు గార్లపాటి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



కంటోనిపల్లిలో గండమ్మ బోనాలు..

నవ తెలంగాణ- వెల్దండ

మండల పరిధిలోని కంటోని పల్లి గ్రామంలో బుధవారం గ్రామ దేవత గండమ్మ బోనాలు ఘనంగా నిర్వహించారు. గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున తరలి అమ్మ వారికి నైవేద్యం సమర్పించి తమ మొక్కులు తీర్చుకున్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు కంటం లక్ష్మణ్ స్వామి,కంటం రాజు,కంటం కొండల్, కంటం ఆంజనేయులు,పెద్ది వెంకటేష్,తోట ప్రణీత్,తోట శ్రీరాములు పాల్గొన్నారు.

అంగాన్‌వాడీ కేంద్రానికి టీవీ వితరణ

నవతెలంగాణ- తెలకపల్లి



మండల పరిధిలోని అనంత సాగర్ గ్రామంలోని అంగ న్వాడీ కేంద్రానికి ఎంపీటీసీ యాతం బాలయ్య బుధవారం 16వేల రూపాయల విలువగల టీవీ ని వితరణ చేసినట్లు ఐసిడిఎస్ సూపర్వైజర్ పద్మ తెలిపారు. ఈ సందర్భంగా ఎంపిటిసి మాట్లాడుతూ తమ గ్రామంలోని చిన్నారులకు వీడియో రూపంలో మెరుగైన విద్యను అందించాడానికి ఇది ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు.ఈ సందర్భంగా ఎంపీటీసీని అంగన్వాడి సూపర్వైజర్ పద్మ గ్రామ సర్పంచ్ తదితరులు అభినందించారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ యాతం బాలయ్య, గ్రామ సర్పంచ్ విష్ణు, ఐసిడిఎస్ సూపర్వైజర్ పద్మ, అంగన్వాడి టీచర్ సుజాత, ఉమెన్ క్లబ్ సూపర్వైజర్ సునీత, మాజీ సర్పంచ్ భాస్కర్ మరియు గ్రామ ప్రజలు,చిన్నారులు పాల్గొన్నారు.

వాహనదారులకు రాష్ట్ర ప్రభుత్వం భారీ రాయితీ

నవతెలంగాణ- కందనూలు

నాగర్ కర్నూల్ జిల్లాలో ఈ చాలన్ పెండింగ్ ఉన్న వాహనదారులు రాష్ట్ర ప్రభుత్వం భారీరాయితీ ప్రకటించడం జరిగింది ఈ అవకాశాన్ని వాహనదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూఈ చాలన్ డబ్బులు పెండింగ్ ఉన్న వాహనదారులు ఆన్ లైన్ ద్వారానే పెండింగ్ చలాన్ డబ్బులు చెల్లించాలి.ఈ చాలన్ సిస్టమ్ ద్వారా అన్ని పెండింగ్ చలన్ లు చెల్లించాలి.ఆన్‌లైన్ అనగా ఫోన్ పే పే టీం ఎం, గూగుల్ పే వంటి సేవలు ఉపయోగించుకోవచ్చు.లేదా మీ సేవ ఈ సేవ లో చెలించవచ్చు. తేదీ: 10-01-2024 వరుకు ట్రాఫిక్ చాలన్ లకు.రాయితీ వర్తిస్తుందిద్విచక్ర వాహనలకు 80శాతం శాతం రాయితీ,ఆర్టీసీ బస్సులు ఆటోలకు, తోపుడు బండ్లపై 90 శాతం రాయితీనాలుగు చక్రాల వాహనాలకు, లారీలకు, భారీ వాహనాలకు 60% శాతం రాయితీచెల్లింపులు అన్ని ఆన్ లైన్ ద్వారా చేల్లించాలని తెలిపారు.

కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి

నవ తెలంగాణ- కందనూలు

అనారోగ్యంతో మృతి చెందిన స్టాంప్ వెండర్ ఖాజా సుల్తానుద్దీన్ కుటుంబాన్ని నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే కూచకుళ్ల రాజేష్ రెడ్డి బుధవారం పరామర్శించారు. 24వ వార్డుకు చెందిన కాంగ్రెస్ కార్యకర్త గౌస్ బాబా ఇంటికి వెళ్లి ఆయన తండ్రి మృతదేహం వద్ద నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సంతాపాన్ని, సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో 24 వ వార్డు కౌన్సిలర్ నిజాముద్దీన్, కౌన్సిలర్ కావాలి శ్రీనివాసులు, కాంగ్రెస్ నాయకులు సయ్యద్ రఫీఖ్, ఖాదర్, ఖాజా బాబా తదితరులు ఉన్నారు.

కళ్యాణ లక్ష్మీ చెక్కులందజేత



నవతెలంగాణ - కందనూలు

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని సాయి గార్డెన్ లో బుధవారం 5 మండలాలకు సంబంధించిన కల్యాణ లక్ష్మీ- షాది ముబారక్ పథకంలో భాగంగా 213 మంది లబ్దిదారులకు చెక్కులను ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుల్లా రాజేష్ రెడ్డి , ఇంచార్జ్ ఆర్డీవో రామిరెడ్డి అందించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి మెంబర్లు ,కౌన్సిలర్లు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నేటి నుండి దరఖాస్తుల స్వీకరణ

పెద్దకొత్తపల్లి : నేటి నుండి జనవరి 6.1.2024 వరకు జరుగు ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ గ్రామపంచాయతీ కార్యాలయం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రేషన్ కార్డు దరఖాస్తులను అర్హులైన ప్రతి ఒక్కరు దరఖాస్తు చేసుకొవాలేని ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ మండల ప్రజలను కోరారు. గ్రామ పంచాయతీ కార్యాలయంలో జరిగే రచ్చబండ కార్యక్రమంలో ప్రభుత్వం అందించే పథకాలను వినిపించి అందరికీ న్యాయం జరిగేలా రాష్ట్ర ప్రభుత్వం చేపడుతుందని ఇట్టి సదవకాశాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ కోరారు.

నేటినుంచి దరఖాస్తుల స్వీకరణ



ఊట్కూర్ : మండలకేంద్రంలోని గ్రామపంచాయతీ భవనం ఆవరణలో బుధవారం 6 గ్యారంటీల దరఖాస్తు ఫారాలను పంపిణీ చేశారు. గురువారం నుంచి దరఖాస్తుల స్వీకరణ కొనసాగుతుందని స్థానిక సర్పంచ్ సూర్యప్రకాశ్ రెడ్డి , స్థానిక పంచాయత్ కార్యదర్శి సుమారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఉప సర్పంచ్ ఇ బా దు ల్ రహిమాన్ కాంగ్రెస్ మండలాధ్యక్షులు విగ్నేశ్వర్ రెడ్డి కాంగ్రెస్ ఊట్కూర్ టౌన్ అధ్యక్షులు లింగం మండల కాం గ్రెస్ సీనియర్ యువ నాయకులు కొక్కు శంకర్ రవికుమార్ మాజీ వార్డ్ మెంబర్ మల్లేపల్లి అశోక్ మైనార్టీ కాంగ్రెస్ నాయకులు జలాల్ వార్డ్ మెంబర్ సమీ తోపాటు తదితరులు పాల్గొన్నారు

ప్రజాపాలనకు ఏర్పాట్లు పూర్తి చేయాలి



నారాయణపేటటౌన్ : ప్రజాపాలన గ్రామసభలు ఏర్పాటుకు అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్ సూచించారు. బుధవారం జిల్లాలోని దామరగిద్ద, నారాయణపేట మున్సిపాలిటీ పరిధిలోని వార్డు 5, 19 లను పర్యటించి ప్రజా పాలన గ్రామసభ ఏర్పాటు పై అధికారులను అడిగి తెలుసుకున్నారు. అర్జీలు సమర్పించే ప్రజలకు తాగునీరు తదితర వసతి కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాపాలనకు ప్రణాళికలు సిద్ధం

- కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్
- ఉమ్మడి జిల్లా సమీక్షలో మంత్రులకు వివరించిన కలెక్టర్, ఎస్పీలు



నవ తెలంగాణ - వనపర్తి

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ప్రజా పాలన కార్యక్రమాన్ని వనపర్తి జిల్లాలో పకడ్బందీగా నిర్వహించేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకున్నట్లు వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ తెలిపారు. డిసెంబర్, 28 నుంచి జనవరి 6వరకు రాష్ట్రంలో నిర్వహించనున్న ప్రజాపాలన కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అవసరమైన సూచనలు, సలహాలు ఇచ్చేందుకు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఇన్‌చార్జీ మంత్రి దామోదర్ రాజనర్సింహ నేతృత్వంలో బుధవారం మహబూబ్ నగర్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం సమావేశ మందిరంలో రాష్ట్ర ఆబ్కారీ, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, జెడ్పీ చైర్మన్లు, జిల్లా కలెక్టర్లు, ఆయా నియోజకవర్గాల శాసన సభ్యులు, జిల్లా ఎస్పీ లతో ఏర్పాటు చేసిన సమన్వయ సమావేశానికి వనపర్తి జిల్లా నుండి జడ్పీ చైర్మన్ ఆర్. లోక్ నాథ్ రెడ్డి, శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి, జిల్లా ఎస్పీ రక్షిత కృష్ణమూర్తితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ వనపర్తి జిల్లాలో ప్రజాపాలన నిర్వహణలో చేపట్టిన కార్యక్రమాలను ఇన్‌చార్జి మంత్రి కి వివరించారు. ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని, ప్రజలకు అవగాహన కల్పించేందుకు వివిధ మాధ్యమాల ద్వారా ప్రచారం గావించడం జరిగిందన్నారు. లబ్ధిదారులకు ముందుగానే రూపొందించిన దరఖాస్తు ఫారాలను అందించి వాటిని పూర్తి చేయించే విధంగా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. దరఖాస్తు స్వీకరించిన అనంతరం వారికి రసీదు ఇవ్వడం జరుగుతుందని, ప్రజాపాలన కార్యక్రమం ఏ గ్రామంలో ఎప్పుడు నిర్వహించడం జరుగుతుంది, మున్సిపాలిటీ లో ఎక్కడ ఎప్పుడు అనే పూర్తి నివేదిక రూపొందించి ప్రచారం చేయడం జరిగిందన్నారు. షెడ్యూల్ అందరికీ తెలియజేసే విధంగా విస్తృత ప్రచారం నిర్వహిస్తామని, దీనికి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేశామని, కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు జిల్లా యంత్రాంగం కృషి చేస్తుందని తెలిపారు. సమన్వయ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న. రాష్ట్ర వైద్య ,ఆరోగ్య శాఖ మంత్రి, జిల్లా ఇన్చార్జి మంత్రి సి.దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిని నేరుగా లబ్ధిదారులకు అందించాలన్న బాధ్యతతో ప్రజాపాలన కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు అందేలా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉందని, ఒక బాధ్యతతో సక్రమంగా వాటిని ప్రజలకు అందించే ఆలోచనతోనే ప్రజాపాలన కార్యక్రమాన్ని చేపట్టామని, ఇందులో భాగంగానే 6 గ్యారంటీల ను అమలు చేస్తున్నట్లు మంత్రి చెప్పారు. అధికార గణం ప్రజల ముందుకు వెళ్లి వాటిని ప్రజలకు అందించేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. ప్రతిరోజు అధికారులు గ్రామాలకు వెళ్లి ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందని, ఈ నెల 28 నుంచి జనవరి 6 వరకు దరఖాస్తులను స్వీకరించిన అనంతరం కూడా ఇద్దరు అధికారులు గ్రామాల్లో కొనసాగుతూ ప్రజల వద్ద నుంచి తప్పిపోయిన వారి నుంచి దరఖాస్తులు స్వీకరిస్తానని తెలిపారు. కార్యక్రమం అనంతరం మిగిలిపోయిన వారు పంచాయతీ కార్యదర్శికి దరఖాస్తులు ఇవ్వవచ్చని చెప్పారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉందని ఇచ్చిన వాగ్దానాన్నింటిని నెరవేరుస్తామని, ప్రజా పాలన కార్యక్రమం అమలుకు మరిన్ని సూచనలు ఇస్తే పాటిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో పాల్గొన్న వనపర్తి జిల్లా ఇంఛార్జి మంత్రి, రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ ఎన్నో త్యాగాల ఫలితంగా తెలంగాణ వచ్చిందని, ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారంటీల అమలుకు ప్రజాపాలన కార్యక్రమాన్ని చేపట్టామని, అధికార యంత్రాంగమే ప్రజల వద్దకు వెళ్లి దరఖాస్తులు తీసుకుంటున్నదని తెలిపారు. ప్రజా పాలన కార్యక్రమం పై విస్తృతంగా ప్రచారం చేయాలని, ఎవరికి ఇబ్బంది కలగకుండా దరఖాస్తులను స్వీకరించాలని, వీలైనన్నీ కౌంటర్లు ఏర్పాటు చేయాలని, కలెక్టర్లు,జిల్లా యంత్రాంగం పూర్తి సహకారం అందించాలని కోరారు.ప్రజాపాలన కార్యక్రమం పై అన్ని రకాలుగా ప్రచారం నిర్వహించాలని కోరారు. ప్రజాపాలన కార్యక్రమాన్ని విజయవంతం చేసే బాధ్యత అధికారులు, ప్రజాప్రతినిధులపై ఉందని అన్నారు. వనపర్తి జిల్లా పరిషత్ చైర్మన్ లోక్నాథ్ రెడ్డి మాట్లాడుతూ రైతుల రుణమాఫీని అమలు చేసే సమయాన్ని తెలియజేయాలని, అలాగే అన్ని హామీల హామలను ఎప్పటినుండి ప్రభుత్వం అమలు చేస్తుందో తెలియజేయాలని కోరారు. వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి మాట్లాడుతూ ఈ నెల 28 నుంచి కాంగ్రెస్‌పార్టీ ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ప్రజా పాలన కార్యక్రమంలో తీసుకునే 6 గ్యారం టీల దరఖాస్తులతో పాటు అదనంగా రేషన్ కార్డులకు సంబంధించిన దరఖాస్తులను సైతం తీసుకోవాలని, పార్టీలకతీతంగా దరఖాస్తుల స్వీకరణ జరగాలన్నారు. రేషన్ కార్డుల దరఖా స్తుల పై ఇన్చార్జి మంత్రి దృష్టికి తీసుకెళ్ళారు. దరఖాస్తుల స్వీకరణ కేంద్రం వద్ద అదనంగా కౌంటర్లు ఏర్పాటు చేసి ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘరెడ్డి మహబూబ్నగర్ జిల్లా ఇన్చార్జి మంత్రి దామోదర రాజనర్సింహ దృష్టికి తీసుకెళ్లారు. ఇందుకు ఇంచార్జ్ మంత్రి దామోదర రాజనర్సింహ సానుకూలంగా స్పందించారు.ఈ సమావేశంలో నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు పి. రాములు, ఆయా జిల్లాల కలెక్టర్లు, ఎస్పీ లు, శాసన సభ్యులు, వనపర్తి జిల్లా ఎస్పీరక్షిత రక్షిత కృష్ణమూర్తి , వనపర్తి జిల్లా అదనపు కలెక్టర్ సంచిత గంగ్వార్, అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎస్.తిరుపతి రావు, తదితరులు పాల్గొన్నారు.



ప్రజల సమక్షంలోనే పథకాల అమలు

- ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి



వనపర్తి : ప్రభుత్వ పథకాల అమలు కోసం, వాటి నుంచి లబ్ధి పొందేందుకు ఎదురుచూసే రోజులకు నూకలు చెల్లాయని ఇకపై ప్రజల సమక్షంలోనే పథకాల అమలు కొనసాగుతుందని వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి అన్నారు. బుధవారం వనపర్తి నియోజకవర్గ పరిధిలోని అడ్డాకుల మండలం బలిద్పల్లి, కన్మనూర్, చిన్నమునుగల్ఛేడ్ గ్రామాలతో పాటు ఖిల్లా ఘనపురం మండల పరిధిలోని మహమ్మద్ హుస్సేన్ పల్లి గ్రామానికి చెందిన పలువురు కల్యాణ లక్ష్మి లబ్ధిదారులకు ఆయన అడ్డాకుల మండలం తహసిల్దార్ కార్యాలయంలో చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. గత ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ పథకాల లబ్ధి పొందాలంటే ప్రజాప్రతినిధుల ఇల్ల చుట్టూ, అధికారుల చుట్టూ నిరంతరాయంగా తిరిగేవారని , ఇందిరమ్మ రాజ్యంలో అలాంటి రోజులకు నూకలు చెల్లాయని ప్రజా సమక్షంలోనే ప్రభుత్వ పథకాల అమలుకు కాంగ్రెస్ ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని పేర్కొన్నారు. ఈ నెల 28 నుంచి ప్రతి గ్రామంలో ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా 6 గ్యార ంటీలకు సంబంధించిన దరఖాస్తుల స్వీకరణ జరుగుతుందని గ్రామాల్లోని అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ సదా అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు. ప్రజా పాలన కార్యక్రమం పై అధికారులు ప్రత్యేక దృష్టి సారించి ప్రజలకు ఎక్కడ ఎలాంటి అసౌకర్యాలు లేకుండా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అడ్డాకుల మండల తాసిల్దార్ ఘన్సీరామ్, ముసపేట్ తహసీల్దార్ తోపాటు కన్మనూర్, బలీద్ పల్లి, చిన్నమునల్ చెడ్, మహమ్మద్ హుస్సేన్ పల్లి గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధికారులు పాల్గొన్నారు.

యాంత్రీకరణ పద్ధతితో ఖర్చులు ఆదా

- ఎమ్మెల్యే మేఘా రెడ్డి



వనపర్తి : రైతులు వ్యవసాయ రంగంలో యాంత్రీకరణ పద్ధతి ఉపయోగించడం ద్వారా చాలావరకు ఖర్చులు ఆదా చేసుకోవచ్చునని ఎమ్మెల్యే మేఘారెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఆత్మకూరు మండలం ఈర్లదిన్నె గ్రామానికి చెందిన మేకల వెంకట్ రెడ్డి కొనుగోలు చేసిన వరి నాటు యంత్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు వ్యవసాయ రంగంలో మూస పద్ధతిని పాటించి అధికమైన ఖర్చులతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఈ క్రమంలో ఆధునిక పద్ధతిలో వ్యవసాయం చేసి యాంత్రికరణ పద్ధతిని ఎంపిక చేసుకుంటే చాలా వరకు ఖర్చు ఆదా అవుతుందని ఆయన పేర్కొన్నారు. ప్రధానమంత్రి ఉద్యోగ కల్పన పథకం ద్వారా బ్యాంకుల నుంచి లోన్ సదుపాయంతో రైతులకు వరి నాటు యంత్రాలను ప్రభుత్వం అందుబాటులోకి తీసుకు వచ్చిందని, రైతులు ఈ యంత్రంపై దృష్టి సారించి ఉపయోగిస్తే వరి నాట్లను సులువుగా వేసుకునేందుకు ఉపయోగపడుతుందని సూచి ంచారు. యంత్రం పూర్తి ధర 16.10 లక్షల అవుతుందని ఇందులో 3 లక్ష లకు పైన రాయితీ లభిస్తుందని రైతులు ఈ యంత్రంపై దృష్టి సారించాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో బ్యాంక్ అధికారులు అరుణ్, కృష్ణమూర్తి నాయకుడు గొల్ల వెంకటయ్య, రైతులు తదితరులు పాల్గొన్నారు.

మద్యం విక్రయాలతో.. రూ. 59 కోట్ల ఆదాయం



- 28 కేసులు నమోదు 9 వాహనాలు సీజ్

అలంపూర్ : మద్య నిషేధ శాఖ అలంపూర్ సర్కిల్ పరిధిలో గడిచిన మూడు నెలల్లో మద్యం విక్రయాల ద్వారా రూ.59 కోట్ల ఒక లక్ష రూపాయల ఆదాయం ప్రభుత్వానికి సమకూరినట్లు మద్య నిషేధ సీఐ డీ.హన్మనాయక్ తెలిపారు. బుధవారం సీఐ విలేఖరులతో మాట్లాడుతూ 15 మద్యం దుకాణాలు, 2 బార్ ల ద్వారా సెప్టెంబర్ నెలలో 21 వేల 104 కేసుల మద్యం, 16వేల 779 బీర్ కేసుల బీర్లు విక్రయించడం ద్వారా రూ.18 కోట్ల 85 లక్షల రూపాయలు, అక్టోబర్ లో 26వేల 598 కేసుల మద్యం, 17వేల 282 కేసుల బీర్లను విక్రయించడం ద్వారా రూ.23 కోట్ల 55 లక్షల ఆదాయం వచ్చిందని, నవంబర్ లో 19వేల 687 కేసుల మద్యం, 959 బీర్లను విక్రయించడం ద్వారా రూ.16 కోట్ల 61 లక్షల రూపాయలు ప్రభుత్వానికి ఆదాయం వచ్చిందని తెలిపారు. టెండర్ల ద్వారా ఎంపికైన కొత్త వ్యాపారులు డిసెంబర్ 1 నుంచి మద్యం విక్రయాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనుమతులు లేకుండా మద్యం తరలిస్తుండగా పట్టుకొని 28 కేసులు నమోదు చేశామని, 9 వాహనాలు కూడా సీజ్ చేయడం జరిగిందని సీఐ హన్మనాయక్ తెలిపారు. అనుమతులు లేకుండా మద్యం తరలించిన, విక్రయించిన చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు.

మండల సమావేశం వాయిదా

ఊట్కూర్ : మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం మధ్యాహ్నం 2గంటలకు జరగాల్సిన మండల సర్వసభ్య సమావేశం ప్రజాపాలన కార్యక్రమం ఉన్నందుకు వాయిదా వేసినట్లు అధికారులు తెలిపారు. మళ్లీ జరిగే మండల సర్వసభ్య సమావేశపు తేదీని ప్రకటిస్తామని పేర్కొన్నారు. అనంతరం ప్రజాపాలనపై ఎంపీడీవో రమేష్ కుమార్ అవగా హన కల్పించారు. ఈ కార్యక్రమంలో డీపీఓ మురళి , ఎంపీపీ ఎల్కోటి లక్ష్మీనారాయణ రెడ్డి , వైస్ఎంపీపీ ఎల్లాగౌడ్ , సింగల్ విండో చైర్మన్ బాల్ రెడ్డి, ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వాహనాల చలాన్లపై డిస్కౌంట్ : ఎస్ఐ



ఆత్మకూరు : మోటార్ వాహన చట్టం 1988 కింద విధించిన ట్రాఫిక్ చలాన్లపై ప్రభుత్వం మెగా లోక్ అదాలత్‌లో భాగంగా భారీగా డిస్కౌంట్ ప్రకటించినట్లు ఎస్ఐ నరేందర్ ఒక ప్రకటనలో తెలిపారు. 2 వీలర్, 3 వీలర్స్ వాహనాలకు 80శాతం డిస్కౌంట్ , తేలిక పాటి మోటార్/ భారీ వాహనాలకు 60 శాతం డిస్కౌంట్ ,తెలంగాణ రోడ్డు రవా ణా సంస్థ బస్సు లకు 90శాతం డిస్కౌం ట్‌తో చెల్లించుటకు అవకాశం ఉందని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని వాహన యజమానులు జనవరి 10లోపు వినియో గించుకోవాలని పేర్కొన్నారు .

మానవ అక్రమ రవాణాను నివారించాలి

- ఏహెచ్ టీయూ ఇంఛార్జి ఎస్ఐ అంజద్, షీ టీం ఎస్ఐ ఇందిరా



నవతెలంగాణ - వనపర్తి

వనపర్తి జిల్లా పరిధిలో మానవ అక్రమణ రవాణాను నివారించాలని ఏ హెచ్ టి యు ఇంఛార్జి ఎస్ ఐ అంజద్, షీ టీమ్ ఎస్ ఐ ఇందిరాలు అన్నారు. వనపర్తి జిల్లా ఎస్పీ రక్షిత కె మూర్తి ఆదేశానిసారం వనపర్తి జిల్లా ఏ హెచ్ టి యు (మానవ అక్రమ రవాణా నిరోధక విభాగము) షి టీమ్ యస్ ఐ వనపర్తి వనపర్తి జిల్లా ఆత్మకూరు టౌన్ లోని గవర్నమెంట్ జూనియర్ కళాశాలలో, జిల్లా ప్రజా పరిషత్ హై స్కూల్ ములమల్ల గ్రామము లో షి టీమ్, ఏ హెచ్‌టీయూ కార్యకలాపాలు, ఈవ్-టీసింగ్ గురించి, మహిళలపై చిన్నారులపై జరుగు నేరాలు, మూఢనమ్మకాలు, బాల్య వివాహాలు, మహిళా రక్షణ, సైబర్ నేరాలు మొదలగు విషయాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏ హెచ్ టి యు ఇంఛార్జి ఎస్ ఐ అంజద్, షి టీమ్ యస్ ఐ ఇందిరా లు మాట్లాడారు. షీ టీం అంటే ఏమిటి? ఇది ఎలా పని చేస్తుంది? షి టీం ను ఎలా సంప్రదించాలి, యు టీజింగ్, హ్యూమన్ ట్రాఫిక్ కింగ్, ఉమెన్ హెల్ప్ డెస్క్ లు, ఎమర్జెన్సీ రెస్పాన్స్ సపోర్ట్ సిస్టం, బాల్య వివాహాలు బాల కార్మికులు సరిహద్దు కార్మికులు ఇంటర్నెట్ భద్రత మా చేతుల్లో ఉందని, మీ సమాచారాన్ని రక్షించండి సైబర్ స్టాకర్లు పిల్లల సైబర్ భద్రతను ఎలా ట్రాప్ చేస్తున్నారో తెలుసుకోవాలని, వ్యక్తిగత సమాచారాన్ని షేర్ చేయవద్దన్నారు. సోషల్ మీడియాను ఉపయోగిస్తున్నప్పుడు తీసుకోవలసిన రక్షణ, భద్రత కొలత ల గురించి చిన్నపిల్లలను వెట్టిచాకిరి నుండి బయటపడేసి వారి బాల్యాన్ని అందమైన జీవితంగా మలచుకోవడానికి బాటలు వేయాలని సూచించారు. ఎవరైనా బాలల చేత పనులు చేయిస్తే వారు బాలకార్మిక చట్టం కింద శిక్షార్హులు అవుతారని, 14 సంవత్సరాలలోపు బాలబాలికలను పనిలో పెట్టుకోకూడదన్నారు. గృహాలలో పిల్లలను ఇంటి పని చేయడానికి పెట్టుకున్నా వారు కూడా ఈ చట్టం కింద శిక్షార్హులు అవుతారని, బాలలు ఎవరైన తమ ప్రాంతాల్లో పనిచేస్తున్నట్లు తెలిస్తే 1098 కి సమాచారం అందించాలని తెలిపారు. బాల్యం ఎంతో మధురమైనదని పిల్లలను మంచి పౌరులుగా తీర్చిదిద్దాలంటే బాల్యం ఎంతో ముఖ్యమైనదని అట్టి బాల్యాన్ని కాపాడాల్సిన బాధ్యత సమాజంలో ప్రతి పౌరుని పై ఉన్నదని అన్నారు. మహిళలను ఉద్దేశ్యించి తెలుపుతూ ప్రస్తుత సమాజంలో పురుషులతో పాటు స్త్రీలు సమానంగా పోటీ పడుతున్నారని, ఉన్నత చదువులు చదువుకొని ఇంకా ఉన్నతమైన ఉద్యోగాలు సాధించాలని తెలిపారు. ఎలాంటి ఆపద సమయంలో నైనా డయల్100 కు కాల్ చేసి పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలని అన్నారు. మహిళలు మరియు చిన్న పిల్లల రక్షణ విషయంలో జిల్లా పోలీసు శాఖ పటిష్టమైన చర్యలు చేపట్టడం జరిగిందని తెలియజేశారు. మానవ అక్రమ రవాణాను నిర్మూలించడానికి యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ ఏ హెచ్యే టి యు యు ను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఆకతాయిలు వలన మహిళలకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా వెంటనే మహిళ హెల్ప్ లైన్ 1091/181, చైల్డ్ హెల్ప్ లైన్ 1098/112, సైబర్ క్రైమ్ 1930 నంబర్లకు ఫోన్ చేసి కానీ, వాట్సాప్ ద్వా రా కానీ ఫిర్యాదులు చేయాలన్నారు. ఫిర్యాదును అందు కున్న వెంటనే ఏ హెచ్‌టీయూ పోలీసులు బాధిత మహిళలకు అండగా నిలుస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు గవర్నమెంట్ జూనియర్ కళాశాల సిబ్బంది, జడ్పీ హెచ్ డి ఉపాధ్యాయులు, పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

రేషన్ కార్డు దరఖాస్తులను దృష్టిలో ఉంచుకోవాలి



- ఇన్చార్జి మంత్రి దృష్టికి తీసుకెళ్లిన ఎమ్మెల్యే

వనపర్తి : ఈ నెల 28 నుంచి కాంగ్రెస్ పార్టీ ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ప్రజా పాలన కార్యక్రమంలో తీసుకునే 6 గ్యారంటీల దరఖాస్తులతో పాటు అదనంగా రేషన్ కార్డులకు సంబంధించిన దరఖాస్తులను సైతం తీసుకోవాలని, పార్టీలకతీతంగా దరఖాస్తుల స్వీకరణ చేపట్టాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ఉమ్మడి జిల్లా ఇన్చార్జి మంత్రి దామోదర రాజనర్సింహ దృష్టికి తీసుకెళ్లారు. దరఖాస్తుల స్వీకరణ కేంద్రం వద్ద అదనంగా కౌంటర్లు ఏర్పాటు చేసి ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం పై రాష్ట్ర మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యేలు ఎంపీలు, జిల్లా పరిషత్ చైర్మన్లు, ఉమ్మడి జిల్లా ఉన్నతాధికారుల ఆధ్వర్యంలో మహబూబ్నగర్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన అవగాహన సదస్సు ఆయన మాట్లాడారు. వనపర్తి నియోజకవర్గ పరిధిలో చాలావరకు రేషన్ కార్డుల సమస్య ఉందని 6గ్యారంటీ దరఖాస్తుల తో పాటు మిగతా సమస్యలకు సంబంధించిన దరఖాస్తులకు సైతం వీటితోపాటు దరఖాస్తుల స్వీకరణ జరిగితే బాగుంటుందని అభిప్రాయపడ్డారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన ఇంచార్జ్ మంత్రి దామోదర రాజనర్సింహ గ్రామాల్లోని దరఖాస్తుల స్వీకరణ కేంద్రం వద్ద ఇతర సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను సైతం తీసుకునేందుకు ప్రత్యేక కౌంటర్‌ను ఏర్పాటు చేసే విధంగా చూడాలని, కౌంటర్ల వద్ద ప్రజలకు ఎలాంటి సమస్యలు రాకుండా తగిన మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు.

కో - ఆప్షన్ సభ్యుడి రాజీనామా



ఆత్మకూరు : అమరచింత మునిసిపల్ కేంద్రంలో కో ఆప్షన్ సభ్యుడు ఏపీ రాజేందర్ బుధవారం తనపదవికి రాజీనామా చేశారు .ఇట్టి రాజీనామా పత్రాన్ని చైర్మన్ మంగమ్మ కమిషనర్ మహమ్మద్ ఖాజాకు అందజేశారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓడిపోవడంతో తన పదవికి రాజీనామా చేసినట్లు తెలిపారు.

కార్యకర్తలకు అండగా ఉంటా..

- బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

వనపర్తి : సోమవారం రాత్రి రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన దత్తాయపల్లి గ్రామం నివాసి అయిన సాతర్ల గోవర్ధన్ (40) కుటుంబాన్ని బుధవారం వనపర్తి ఎమ్మెల్యే గౌరవ శ్రీ తూడి మేఘా రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనను నమ్ముకొని కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి నన్ను ఎమ్మెల్యేగా గెలిపించిన ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని ఆయన కార్యకర్తలకు భరోసా కల్పించారు. గోవర్ధన్ మృతికి సంబంధించి ఇతర కారణాలు ఏవైనా ఉన్నా పూర్వాపరాలు పరిశీలించి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకునే విధంగా చూస్తామని ఆయన పేర్కొన్నారు. మృతుడు గోవర్ధన్ కుటుంబానికి తాను ఎల్లవేళలా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో వనపర్తి ఎంపీపీ కిచ్చారెడ్డి, సీనియర్ నాయకులు గొల్ల వెంకటయ్య, మాజీ ఎంపీపీ శంకర్ నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.



పొగ మంచుతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వెంకటయ్య గౌడ్



ఊరుకొండ : చలికాలం కావడంతో ప్రతినిత్యం కురుస్తున్న పొగ మంచుతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని.. ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వెంకటయ్య గౌడ్ తెలిపారు. బుధవారం నవతెలంగాణతో వెంకటయ్య గౌడ్ మాట్లాడుతూ.. విపరీతమైన పొగ మంచు కురవడం వల్ల ఎదురుగా వస్తున్న వాహనాలు కనబడకపోవడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రాణహాని జరిగే ప్రమాదం ఉందని ఆయన పేర్కొన్నారు. మండల ప్రజలు ఉదయం వేళ వాకింగ్, జాగింగ్, వ్యవసాయ పనులకు, ఇతర ప్రాంతాలకు తెల్లవారుజామున వెళ్లే ప్రతి ఒక్కరు ఆచితూచి అడుగువేయాలని సూచించారు. పొగ మంచులో వాహనాలను నడిపే వాహన చోదకుల సైతం అప్రమత్తంగా ఉండి ఎంతో నిదానంగా వాహనాలు నడపాలని తెలిపారు. ప్రజలు ఎక్కువ రద్దీగా ఉండే ప్రదేశాల్లో కరోనా మహమ్మారి విజృంభిస్తున్న తరుణంలో తప్పనిసరిగా మాస్కులు ధరించాలని.. కరోనా నియంత్రణ చర్యలు చేపట్టాలని సూచించారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నారాయణ పేట
గురువారం | డిసెంబర్ 28,2023 | www.navatelangana.com

ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డిని కలిసిన భద్రేశ్వర టెంపుల్ ఈవో శేఖర్ గౌడ్



నవతెలంగాణ-తాండూరురూరల్
తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డిని బుధవారం మండలం చెంగోల్‌కు చెందిన భద్రేశ్వర ఆలయ ఈవో శేఖర్ గౌడ్ ప్రజాభవన్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన మాట్లాడుతూ.. తాండూర్ నియోజకవర్గంలోని పలు దేవాలయాల అభివృద్ధికి ఎల్లప్పుడూ సహాయ సహకారాలు అందించాలని కోరారని తెలిపారు.

ఎమ్మెల్యే మనోహర్ రెడ్డిని కలిసిన ఫారెస్ట్ రేంజ్ అధికారి శ్యామ్ సుందర్ రావు



నవతెలంగాణ-తాండూరు
తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డిని బుధవారం తాండూరు ఫారెస్ట్ రేంజ్ అధికారి శ్యాంసుందర్ రావు మర్యాద పూర్వకంగా కలిసి బొకే ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. తాండూరు నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల్లో అటవీశాఖకు సంబంధించిన పలు అంశాలపై చర్చించారు. విద్యుత్‌శాఖ అధికారులు ఎమ్మెల్యేను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. విద్యుత్‌శాఖ అధికారులు ఆది నారాయణ, వెంకట్ నాయుడు, రాఘవేందర్ రెడ్డి, పావని తదితరులున్నారు.

జాతీయస్థాయి వాలీబాల్ క్రీడలకు ఆదర్శ పాఠశాల విద్యార్థి ఎంపిక



నవతెలంగాణ-కుల్కచర్ల
వరంగల్‌లో జరిగిన అండర్ 19 బీచ్ వాలీబాల్ క్రీడలకు కుల్కచర్ల మండల పరిధిలోని ముజాహిద్‌పూర్ ఆదర్శ పాఠశాల విద్యార్థి చరణ్ కుమార్ జాతీయ స్థాయికి ఎంపికైనట్లు ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ భాగ్యల క్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని తెలిపారు. చరణ్ జాతీయస్థాయికి ఎంపిక కావడం పట్ల పాఠశాల పీటీ కృష్ణారెడ్డి, ఉపాధ్యాయ బృందం అభినందనలు తెలిపారు.

గ్రామాలకు ప్రజాపాలన దరఖాస్తులు చేరవేత



● ఎంపీడీవో వసంతలక్ష్మి

నవతెలంగాణ-శంషాబాద్
నేటి నుంచి తెలంగాణ ప్రభుత్వం ఆరు గ్యారెంటీ అమల్లో భాగంగా చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమం అమలు చేయడానికి అధికారులు సంసిద్ధమయ్యారు. బుధవారం శంషాబాద్ మండలం ప్రజా పరిషత్ కార్యాలయం నుంచి ఆయా గ్రామ పంచాయతీలకు ఆరు గ్యారంటీల దరఖాస్తు ఫారాలను అధికారులకు ఎంపీడీవో వసంతలక్ష్మి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశానుసారం ఆయా గ్రామాలకు దరఖాస్తులను చేరవేశారని తెలిపారు. ఆసక్తి ఉన్న ప్రజలు ఉదయం 8 గంటల నుంచి 12 గంటల వరకు మధ్యాహ్నం 2 గంటల నుంచి 5 గంటల వరకు దరఖాస్తు ఫారంలు తీసుకుంటారన్నారు. లబ్ధిదారులు పూర్తి చేసిన దరఖాస్తు ఫారంలను తిరిగి అధికారులకు ఇవ్వాలని సూచించారు. ఏవైనా సందేహాలుంటే అక్కడే అధికారులకు తెలపాలని కోరారు. కార్యక్రమంలో మండలం పంచాయతీ అధికారి ఉషాకిరణ్ తదితరులున్నారు.

'కాంగ్రెస్ సంక్షేమ పథకాలతో సంతోషంలో ప్రజలు'



నవతెలంగాణ-చందానగర్
శేరిలింగంపల్లి నియోజకవర్గం అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు వస్తాయని మంచి వ్యక్తి సేవ గుణంగల నేత జగదీశ్వర్ గౌడ్‌కు తోడుగా అడుగులు అడుగై ముందుకు నడుస్తామని కార్యకర్తలు తెలిపారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన మొదటి రోజు నుండి ప్రజల సమస్యలు పరిష్కరించడానికి కృషి చేస్తుందన్నారు. ప్రజా పాలనకు నిదర్శనంగా శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని జగదీశ్వర్ గౌడ్ హామీ ఇచ్చారు. కాంగ్రెస్ సంక్షేమ పథకాలు ఇందిరమ్మ ఇల్లు, మహాలక్ష్మి పథకం రైతు భరోసా, గృహలక్ష్మి, యువ వికాసం, వృద్ధులకు, వికలాంగులకు చేయూత, 6 గ్యారంటీ పథకాలు ప్రతి ఒక్కరికీ అందుతాయన్నారు. కాంగ్రెస్ పార్టీతోనే అన్ని విధాలుగా ప్రజలకు మేలు జరుగుతుందని తెలిపారు. వివేకానందనగర్ డివిజన్ కాంగ్రెస్ కార్యాలయంలో కార్పొరేటర్ భాష్పాక నాగమణి యాదగిరి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు వివేకానంద నగర రామకృష్ణ నగర్ కాలనీ చెందిన ఆర్.లక్ష్మి, సంజీవ్, మైనారిటీ నాయకులు ఎండీ యూసఫ్, దొంతి కార్తీక్ గౌడ్ ఆధ్వర్యంలో సీనియర్ బీఆర్ఎస్ నాయకుడు అనిల్, మౌలాలి, గోపి, రాజు, రాములు, రమేష్, చందానగర్ డివిజన్ యువజన నాయకులు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా పాలన పై సమీక్షా సమావేశం

నవతెలంగాణ-శంషాబాద్
నేటి నుంచి గ్రామాలలో జరిగే ఏ పాలన కార్యక్రమం విజయవంతం చేయడానికి తీసుకోబోయే చర్యలపై శంషాబాద్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సమావేశం ఎంపీపీ దిద్యాల జయమ్మ శ్రీనివాస్ అధ్యక్షతన జరిగింది. కార్యక్రమంలో దర ఖాస్తు ఫారంలో లబ్ధిదారులకు అందజేయడం వారిని దరఖాస్తులు తీసు కోవ డం తదితర అంశాలపై సమగ్రంగా చర్చించారు. ఎంపీపీ మాట్లాడుతూ ప్రజాపాలన కార్యక్రమాన్ని అధికారులు విజయవంతం చేయాలని కోరారు కార్యక్రమానికి ప్రజలు కూడా సహకారం అందిం చాలన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ నీలం మోహన్, ఎంపీడీ వో వసంత లక్ష్మి, ఎంపీఓ ఉషా కిరణ్, ఎంపీ టీసీలు, సర్పంచులు అధికారులు పాల్గొన్నారు.

బస్సు ఢీకొని యువకుడు మృతి



నవతెలంగాణ- కొత్తూరు
రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తున్న యువకుడిని బస్సు ఢీకొనడంతో అక్కడికక్కడే ప్రాణాలు వదిలిన ఘటన మంగళవారం రాత్రి చేగూర్ రోడ్డు వద్ద జరిగింది. ఎస్సై జి శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం... ఉత్తరప్రదేశ్ రాష్ట్రం ఆర్థోయి జిల్లా బిందావురా గ్రామానికి చెందిన అరవింద్ (28) గత కొంత కాలంగా తిమ్మాపూర్‌లో నివాసం ఉంటూ ప్రికాస్టింగ్ పనులు చేస్తూ జీవనోపాధి పొందుతున్నాడు. మంగళవారం రాత్రి బీడీలు కొనేందుకు కిరాణా కొట్టుకు వచ్చి తిరిగి వెళుతుండగా హైదరాబాద్ నుండి బెంగళూరు వైపుకు వెళుతున్న టిఎస్ 04 జెడ్ 0266 నెంబర్ గల ఆర్టీసీ బస్సు గరుడ అతన్ని బలంగా ఢీ కొట్టింది. తీవ్ర గాయాలపాలైన అతడు అక్కడికక్కడే ప్రాణాలు వదిలాడు. అతని స్నేహితుడు ముజామిల్ ఖాన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ఈ కేవైఎస్ నమోదుపై పడిగాపులు

● ఈ కేవైఎస్ నమోదు పైన పూర్తి సమాచార ఇవ్వండి.
● నమోదు కొరకు పడిగాపులు నిరీక్షణ.
● నమోదు కొరకు ఎంతవరకు సమయం ఉంటుందని తేల్చాలని అధికారులను అడుగుతున్న వినియోగదారులు.

నవతెలంగాణ- ఉండవల్లి
మనపాడు మండల కేంద్రంలోని ఇండియన్ కార్తికేయ గ్యాస్ ఏజెన్సీ నిరహకుల నిర్లక్ష్యం మూలంగా దూర ప్రాంతాలతో వచ్చిన వినియోదారు లను సర్వేర్ పని చేయడం లేదని చెప్పడంతో పడిగా పులులతో ఎదురు చూస్తున్నారు. పీకే వైఎస్ కోసం ఇబ్బందులు ఎదుర్కొంటున్న గ్యాస్ వినియోధాలు. ఈ కేవైస్ చేసుకోవాలని ఉద్దేశంతో గ్యాస్ వినియోదారులు నమోదు చేసుకునేందుకు నాన్న ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మనవపాడు గ్యాస్ ఏజెన్సీ నిరహక నిర్వహణలో సుమారు మూడువేల మంది గ్యాస్ వినియోగదారులకు నమోదు చేసుకునే అవకాశం ఉంది. వారందరికీ సమయం ఇవ్వాల్సి ఉండగా ఇటువంటి సమయం కేటాయించకుండా అందరూ వచ్చి గ్యాస్ నిర్వాహకుల దగ్గర ఉండడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారుల స్పందించి ఈ కేవైసీ నమోదు కోసం సమయం ఇవ్వాలని అధికారులకు అడుగుతున్నారు. ఎంత వరకు నమోదు గడువు ఉన్నది. గ్యాస్ వినేదారులకు నమోదు చేసుకునేందుకు సమయం ఎంతవరకు ఉన్నదని వినియోదారులు ప్రశ్నిస్తున్నారు. గ్యాస్ నిర్వహకులు ఎటువంటి సమా ధానం చెప్పకపోవడంతో పలుమార్లు వచ్చి తిరిగి వాపాస్ పోతున్నామని ఆవేదన చెందుతున్నారు. సర్వేరు పని చేయకపోవడం లేదని వినియోగదారులను ఇబ్బందులను పెడుతున్నట్లు వారు తెలిపారు.



గ్యాస్ ఏజెన్సీ నిర్వహకులు ఇష్టానుసారంగా వివరిస్తున్నారు.

గ్యాస్ వినియోదారులను గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు పట్టించుకోవడంలేదని వినియోదారులు లక్ష్మీదేవి మద్దమ్మ ఆవేదన వ్యక్తపరిచారు. గ్యాస్ ఏజెన్సీ నిర్వహకులు ఇబ్బందుల్లో గురి చేస్తున్నట్లు చెయ్యి తడపనిదే పని చేయడం లేదని ఆవేదన వ్యక్తపరిచారు.
లక్ష్మీదేవి మద్దమ్మ

గ్యాస్ వినియోగదారులు ఈ కేవైఎస్ తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని నిబంధన ఉండడంతో వినియోగదారులు నిరీక్షణతో పడిగాపులు కాస్తూ గ్యాస్ ఏజెన్సీల దగ్గర గుంపులు గుంపులుగా కుడి ఆకలి దప్పికలు తో పని పాటలు వదులుకొని వారాలు వారాలు గడిచిన నిరీక్షణ తోనే వెయిట్ చేస్తూ ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని గ్యాస్ వినియోగదారులు వాపోతున్నారు. దీనిపైన ఉన్నత అధికారులు ఎటువంటి సమాచారం ఇవ్వకపోవడంతో అప్పుడు కాదు ఇప్పుడు అన్నట్లుగా గ్యాస్ వినియోదారులు ఏ గబడుతూ చేయించుకునేందుకు ఎదురుచూస్తున్నారు.

వారం రోజులు తిరుగుతున్న కావడం లేదు.



నాకు గ్యాస్ మా నపాడు మండల కేంద్రం నుంచి ఇండియన్ గ్యాస్ అనుమతి ఉన్నది. ఈ కేవైఎస్ నమోదు కోసం వారం రోజుల నుంచి తిరుగుతున్న నమోదు కాలేదని వారు తెలిపారు. అధికారులు చర్యలు తీసుకొని నమోదు చేయాలని వారు కోరారు.
శ్రీనివాసులు, ముండ్లదిన్నె తాండ్రపాడు

అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తాం



● ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి

నవతెలంగాణ-తాండూరు
ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేసేందుకు అధికారులు జవాబు దారితనంగా వ్యవహరించాలని తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నేటి నుండి జనవరి 06 వరకు గ్రామ సభల ద్వారా ప్రజా పాలన కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. ఈ సందర్భంగా తాండూర్ ఆర్డీఓ కార్యాలయంలో నియోజకవర్గ స్థాయి ప్రజాప్రతినిధుల, అధికారుల సమావేశం నిర్వహించారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజా పాలన కార్యక్రమంపై అధికారులతో దిశా నిర్దేశం చేశారు. ప్రజలకు జవాబుదారీతనంగా ఉండటం మన అందరి బాధ్యతన్నారు. దూర ప్రాంతాల్లో ఉన్నవారికి అందరికీ సమాచారం అందించాలన్నారు. అవినీతికీ తావులేకుండా పని చేయాలన్నారు. సంక్షేమ పథకాలకు రేషన్ కార్డు అవసరం లేదు ఆధార్ కార్డుతో దరఖాస్తు చేసుకోవచ్చు అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత మొదటి సంతకం ఆరు గ్యారెంటీ పథకాల పై చేయడం సంతోషకరమైన విషయమన్నారు. ప్రభుత్వం అంటేనే ప్రజలకు జవాబుదారీతనం ప్రభుత్వం కూడా ప్రజలందరికీ జవాబుదారీగా ఉంటుందన్నారు. అధికారులు అందరూ బాగా కష్టపడి ఎన్నికలను విజయవంతం చేశారు. అదేస్ఫూర్తితో ఈ ప్రజాపాలన విజయవంతం చేయాల్సిన బాధ్యత అందరిపైన ఉందన్నారు. గ్రామ స్థాయిలో సర్పంచ్‌లు వార్డు మెంబర్‌లు మున్సిపల్ పరిధిలో చైర్మన్‌లు కౌన్సిలర్లు, ఇతర ప్రజాప్రతినిధులు అందరూ అధికారులతో సమన్వయంతో పని చేసి జిల్లాకు తాండూర్‌కు ప్రత్యేక గుర్తింపు తీసుకురావాలన్నారు. మున్సిపల్ చైర్ పర్సన్ తాటికొండ స్వప్న పరిమల్ మాట్లాడుతూ..సమావేశం సందర్భంగా అందరికీ సమాచారం ఇవ్వకపోవడం బాధాకరమన్నారు. ఇకముందు అయినా అధికారులు ప్రజాప్రతినిధులకు తగిన మర్యాద ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో అన్ని మండలాల ప్రజాప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు.

ప్రజా పాలనను ప్రతి ఇంటికీ అందించాలి



● కార్పొరేషన్ కౌన్సిల్ సమావేశం
● మేయర్ బుర్ర మహేందర్ గౌడ్



నవతెలంగాణ- గండిపేట్
నేటి నుండి వచ్చేనెల 6 వరకు ప్రజా పాలనను ప్రతి ఇంటికి అందించాలని మేయర్ మహేందర్ గౌడ్ పిలుపునిచ్చారు. బుధవారం బండ్లగూడ మున్సిపల్ కార్పొరేషన్ సమావేశ మందిరంలో కమిషనర్ శరత్ చంద్ర ఆధ్వర్యంలో ప్రజా పాలనపై అత్యవసర కౌన్సిల్ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..... ప్రజా పాలన పైన ప్రజాప్రతినిధులు అధికారులు తప్పనిసరి అవగాహన చేసుకోవాలన్నారు. వార్డుల్లో ప్రత్యేక సమావేశాలను ఏర్పాటు చేసి ప్రభుత్వం అందిస్తున్న ఆర్ గ్యారంటీల పైన ప్రజలకు వివరించాలన్నారు. ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను స్వీకరించాలని కోరారు. కార్యక్రమాన్ని సెలవు రోజులు తప్ప మిగతా ఎనిమిది రోజులపాటు కార్యక్రమాల కోసం ప్రణాళిక ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ శరత్చంద్ర డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్ రెడ్డి, మేనేజర్ వేణుగోపాల్ రెడ్డి డి ఈ లు,ఏఈ టౌన్ ప్లానింగ్ శానిటేషన్ కార్పోరేటర్లు కోఆప్షన్ సభ్యులు, శానిటేషన్, తదితరులు పాల్గొన్నారు.

తొలి డిజైన్ థింకింగ్, ఇన్నోవేషన్ ప్రాజెక్ట్ ఎక్స్‌పోను ఆవిష్కరణ

● కేఎల్‌హెచ్ బాచుపల్లి క్యాంపస్ నిర్వహణ



నవతెలంగాణ-శేరిలింగంపల్లి
కేఎల్‌హెచ్ బాచుపల్లి ఇటీవల "డిజైన్ థింకింగ్ అండ్ ఇన్నోవేషన్ ప్రాజెక్ట్ ఎక్స్‌పో" మొదటి ఎడిషన్‌ను విజయవంతంగా నిర్వహించింది. ఈ ఎక్స్‌పో సృజనాత్మకత, సమస్య-పరిష్కార పరాక్రమాన్ని ప్రదర్శించింది. 80కి పైగా బృందాలు కేఎల్‌డీమ్డ్‌టుబి యూనివర్శిటీకి చెందిన బౌరంపేట క్యాంపస్‌లో డిజైన్ థింకింగ్ సూత్రాలతో నిండిన ప్రత్యేకమైన వినూత్నమైన ప్రాజెక్ట్‌ల శ్రేణిని ప్రదర్శించినట్లు నిర్వాహకులు తెలిపారు. డిజైన్ థింకింగ్ అండ్ ఇన్నోవేషన్ అనేది మొదటి సంవత్సరం బిటెక్ విద్యార్థుల కోసం రూపొందించబడిన పరివర్తనాత్మక కోర్సు. విద్యార్థులు అధ్యాపక సభ్యుల మధ్య ఆవిష్కరణ, వ్యవస్థాపకత సంస్కృతిని పెంపొందించడానికి ఇది సూక్ష్మంగా రూపొందించబడిందన్నారు. ఈ ప్రోగ్రామ్ విద్యార్థులను విప్లవాత్మక ఆలోచనలను రూపొందించ డానికి, వాటిని స్పష్టమైన పరిష్కారాలుగా మార్చడం- నమూనాల వంటివి ఈ ఆలోచనలను కఠినంగా పరీక్షించడం, ప్రోత్సహిస్తుందని, డీటీఐ ఎక్స్‌పో విద్యార్థులు తమ సెమిస్టర్ కాలంలో రూపొందించిన వారి ప్రాజెక్ట్‌లను ప్రదర్శించడానికి వేదికను అందించిందన్నారు. ప్రతి సెమిస్టర్‌లో భవిష్యత్ ఎక్స్‌పోలను ప్లాన్ చేయడంతో ఈ ఈవెంట్ ద్వివార్షిక సంప్రదాయంగా మారుతుంది. ప్రారంభ డీటీఐ ఎక్స్‌పోలో 600 మందికి పైగా విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. వారు సమిష్టిగా 80కిపైగా ప్రాజెక్టులను ప్రదర్శించారు. సైబర్ సెక్యూరిటీ, ఐఓటి ఆవిష్కరణలు, వ్యవసాయ ఆధారిత పరిష్కారాలు, స్వచ్ఛమైన, స్థిరమైన సాంకేతికతలు, స్మార్ట్ ఎడ్యుకేషన్ కార్యక్రమాలు, అత్యాధునిక రవాణా, లాజిస్టిక్స్ వ్యవస్థలు, పునరుత్పాదక ఇంధన ఆవిష్కరణలు, రోబోటిక్స్, డ్రోన్‌లు, స్మార్ట్ వాహనాలు, ఆటోమేటెడ్ పరిష్కారాలు వంటి అనేక రకాల డొమైన్‌లకు ఈ ప్రాజెక్ట్‌లు విస్తరించాయి. ఎక్స్‌పోలో ప్రదర్శించబడిన ఒక ప్రత్యేకమైన ప్రాజెక్ట్ "ది గార్డియన్ యాప్." ఫిషింగ్ దాడులు, అనధికారిక యాక్సెస్ నుండి వినియోగదారులను రక్షించడానికి ఈ అప్లికేషన్ రూపొందించబడింది. డెవలపర్‌లు ఈ ప్రాజెక్ట్ ఆధారంగా పరిశోధనా పత్రంపై చురుకుగా పని చేస్తున్నారు. మరో గుర్తించదగిన ఆవిష్కరణ "వాతావరణ అంచనా డ్రోన్," వివిధ పరిశ్రమలలో సంభావ్యతను అందించే వాతావరణ స్థితి విశ్లేషణ కోసం రూపొందించబడింది. అదనంగా ఎక్స్‌పో "రైతుల ఫైర్ అలారం సిస్టమ్"ను ప్రదర్శించింది, ఇది పంటలను దెబ్బతీసే అగ్ని ప్రమాదాల గురించి రైతులను అప్రమత్తం చేయడానికి, సాంకేతికత వ్యవసాయం కలయికను ప్రదర్శించడానికి అంకితం చేయబడింది. పీ కార్ట్ న్నోవేషన్ అనేది సూపర్ మార్కెట్‌లలో క్యూలు, ఇలాంటి సెట్టింగ్‌లలో క్యూలను తగ్గించడం ద్వారా కస్టమర్‌లకు షాపింగ్ అనుభవాన్ని మెరుగుపరచడానికి విద్యార్థులు రూపొందించిన అత్యాధునిక స్మార్ట్ షాపింగ్ కార్ట్ కాన్సెప్ట్. కెఎల్‌హెచ్ బాచుపల్లిలో మొదటి సంవత్సరం సీఎస్ఈ విద్యార్థి భూమన్నగిరి అమిత్ రెడ్డి తన ప్రాజెక్ట్ "ది గార్డియన్" గురించి వివరిస్తూ : "మా లక్ష్యం 'ది గార్డియన్' యాప్‌ను అభివృద్ధి చేయడం, వినియోగదారులకు వారి వివిధ అప్లికేషన్‌ల ద్వారా చేసే బ్యాక్‌గ్రౌండ్ యాక్టివిటీల గురించి తెలపడంపై దృష్టి పెట్టింది. యాప్ వ్యక్తిగతీకరించిన ఫీడ్‌బ్యాక్, రిపోర్ట్‌లను అందిస్తుంది, యాప్ అనుమతులను సమర్థవంతంగా గుర్తించడంలో నియంత్రించడంలో వినియోగదారులకు సహాయపడుతుంది, మెరుగైన గోప్యత, భద్రతకు భరోసా ఇస్తుంది. ఈ ఎక్స్‌పోలో 'మా ప్రెజెంటేషన్ పరిశ్రమ డిమాండ్‌లకు అనుగుణంగా ఇలాంటి మరిన్ని ప్రాజెక్ట్‌లను ధృవీకరించడంపై దృష్టి పెట్టాలనే నా విశ్వాసాన్ని పెంచింది" అని అన్నారు. కెఎల్‌డీమ్డ్‌టుబి యూనివర్శిటీ వైస్-ఛాన్సలర్ డా.జీపి.సారధి వర్మ మాట్లాడుతూ..'మేము సృజనాత్మకత, ఆవిష్కరణలను ప్రోత్సహించే వాతావరణంలో విద్యార్థులను ప్రోత్సహించడానికి కట్టుబడి ఉన్నామని తెలిపారు. ఇవి విద్యార్థుల భవిష్యత్తు విజయానికి ప్రధానమైన అంశాలు. మా సమగ్ర వ్యవస్థ విద్యార్థులు, ఉపాధికి అవసరమైన నైపుణ్యాలు మనస్తత్వాన్ని కలిగి ఉన్నారని నిర్ధారిస్తుందని, వారి భవిష్యత్ విజయాలను చూసేందుకు నేను ఆసక్తిగా ఎదురు చూస్తున్నాను" అని అన్నారు. కెఎల్‌హెచ్ బాచుపల్లి క్యాంపస్ ప్రిన్సిపాల్ డా.ఎల్.కోటేశ్వరరావు, కన్వీనర్ డా. ఎం. శేషాద్రి ప్రదర్శనలో పాల్గొనే ప్రతి బృందంతో చురుకుగా నిమగ్నమై, ప్రేరణ ప్రోత్సాహాన్ని అందించారు. కెఎల్‌హెచ్ బాచుపల్లి క్యాంపస్ తదుపరితరం ఆవిష్కర్తలు, వ్యవస్థాపకులను ప్రోత్సహించడానికి పెంపొందించటానికి అంకితం చేయబడింది. కెఎల్‌డీమ్డ్‌టుబి యూనివర్శిటీలో భాగంగా ఈ క్యాంపస్ అత్యుత్తమంగా ముందంజలో ఉంది. రాబోయే సంవత్సరాల్లో దాని విద్యార్థులకు లెక్కలేనన్ని విజయాలకు మార్గం సుగమం చేస్తుందన్నారు.